శుక్రవారం
25-10-2024
సంపుటి : 20
సంచిక : 29
పేజీలు : 12, వెల : 4 రూ.
thecrimenewsd@gmail.com

Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

విలేకరులు
కావలెను
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు మండల రిపోర్టర్లు కావలెను.
వివరాలకు...
D. SAINATH REDDY...
6305584064

## కలెక్టరేట్‌లో ఏసీబీ రైడ్స్..

- పట్టుబడ్డ ఈఈ దిలీప్ కుమార్
- అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ ఏటీవో చంద్రశేఖర్
- సీనియర్ అసిస్టెంట్ శోభారాణి



**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన సదానందం అనే కాంట్రాక్టర్ తాను పంచాయతీరాజ్ కు సంబంధించి చేసిన పనులకు నాలుగు లక్షల రూపాయలు రావాల్సి ఉన్నందుకు గాను ముగ్గురు కలిసి 20000 డిమాండ్ చేశారు. దీంతో సదర్ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో గురువారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

### సింగరేణి కార్మికులకు
## దీపావళి బోనస్



- రూ.358 కోట్లు విడుదలకు భట్టి ఆదేశాలు
- ప్రతి కార్మికుని ఖాతాలో(శుక్రవారం) రూ. 93,750
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్:** దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.

## ఐరాసలో సంస్కరణలు తక్షణ అవసరం

### బ్రిక్స్ వేదికగా జైశంకర్ ఉద్ఘాటన




**న్యూఢిల్లీ:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. మరింత సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ అత్యున్నత సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని ఉద్ఘాటించారు. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ప్రసంగించిన ఆయన ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న తీరుకు బ్రిక్స్ ఓ ఉదాహరణ అన్నారు. "ప్రపంచక్రమం ఎంత తీవ్రంగా రూపాంతరం చెందుతుందో బ్రిక్స్ తెలియజేస్తుంది. ఇదే సమయంలో గతంలోని

మిగతా 2లో..

### ప్రజలు, రైతుల కోసం
# జైలుకు వెళ్లడానికి సిద్ధమే




- ఒకటి రెండేళ్లు జైలులో ఉండడానిఇ వెనకాడం
- కాంగ్రెస్ చీటింగ్‌పై అందరూ కలసికేసులు పెట్టాలి
- రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి
- తెలంగాణలో మోసపోయామని చెప్పండి
- మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను ఓడించమనండి
- హామీలు ఇచ్చి మోసం చేసారని తెలపండి
- ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు
- సరిహద్దు రాష్టాల నుంచి మహారాష్ట్రకు డబ్బులు
- శివసేన నాయకుడి ఆరోపణలను ట్వీట్ చేసిన కెటిఆర్



**ఆదిలాబాద్:** ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో..

### కొత్త రైల్వేలైన్‌తో అమరావతి
## అనుసంధానం

- కేంద్రానికి సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- రాష్ట్రంలోని ప్రాజెక్టులకు 3 నెల్లలో భూ సేకరణ
- రహదారుల అభివృద్ధికి ప్రత్యేక స్థానం
- వర్చువల్‌గా పాల్గొన్న సిఎం, డిప్యూటీ సిఎం

వివరాలు 2లో..

### ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త



- 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటు
- రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం
- కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

వివరాలు 2లో..

### కాశ్మీర్‌లో రెచ్చిపోయిన
## ఉగ్రవాదులు



కాల్పుల్లో ఒకరికి తీవ్ర గాయాలు

వివరాలు 2లో..

## విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన సరికాదు

- ప్రజలపై భారం మోపే ఆలోచన మానాలి
- చిన్నతరహా పరిశ్రమలకు గుదిబండ కారాదు
- ఇఆర్‌సి ముందు ఎమ్మెల్యే వేముల వాదన



**నిజామాబాద్:** రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ డిస్కం లు వివిధ కారణాలు చెప్పి18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమైందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. రూ.963 కోట్ల ట్రూ అప్ ఛార్జీలు, రూ.16,364 కోట్ల విద్యుత్ ఛార్జీలు ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,200 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపు కోసం విద్యుత్ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. వాటిని వెంటనే తిరస్కరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై విద్యుత్తు నియంత్రణ మండలి గురువారం నిజమాబాద్ కలెక్టరేట్ చేపట్టిన బహిరంగ విచారణలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, విజి గౌడ్ తదితరులు పాల్గొని కమిషన్ సభ్యుల ముందు తమ వాదనలు వినిపించారు. ఈ వసందర్భంగా ఎమ్మెల్యే వేముల

మిగతా 2లో..

### రాహుల్ ఆలోచనలకు భిన్నంగా
## రాష్ట్ర కాంగ్రెస్



- ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం
- ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు
- పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా
- ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన

**హైదరాబాద్:** కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు.

మిగతా 2లో..

# ప్రజలు, రైతుల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే



హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెల్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. దే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు.

**తెలంగాణలో మోసపోయామని చెప్పండి....** తెలంగాణలో మోసపోయామని, మహారాష్ట్రలో చెప్పి కాంగ్రెస్‌ను ఓడించాలని సరిహద్దు గ్రామాల ప్రజలకు కెటిఆర్ పిలుపునిచ్చారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఈ నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ లుచ్చగాళ్లకు ఓటేయొద్దని మహారాష్ట్రలో ఉన్న బంధువులకు, దోస్తులకు గట్టిగా చెప్పండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నవంబర్‌లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆదిలాబాద్ వాళ్లకు అక్కడ చుట్టాలు, దోస్తులు ఉంటారు. కాంగ్రెస్ లుచ్చగాళ్ల సంగతి వారికి తెలియజెప్పండి.. మేం మోసం పోయాం.. మీరు మోసపోకండి అని చెప్పండి. రైతు భరోసా, తులం బంగారం, పెన్షన్లు, స్కూటీలు అని కథలు చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. ఈ కాంగ్రెస్ కు ఓట్లేస్తే మళ్లా మోసం జరుగుతదని గట్టిగా చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఈ పోరాటం ఈ రోజుతో ఆగిపోయేది కాదు. ఈ ఆదిలాబాద్ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ముందుంది. బోరాజ్ చెక్ పోస్టు వద్ద వంటావార్పు చేస్తే నేనొచ్చాను. ఇవాళ ఆదిలాబాద్‌లో అగ్గి రాజుకుంది. ముఖ్రా కే గ్రామం వద్ద ఆగి సర్పంచ్ మీనాక్షిని పలుకరించాను. రైతులంతా కలిసి పోస్టు కార్డులు కొన్నారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా, పెన్షన్, తులం బంగారం, స్కూ.. ఎక్కడికి పోయినయ్.. ఎప్పుడు ఇస్తావని రాహుల్ గాంధీకి ఉత్తరం రాశారు. ఆనాడు ఉగ్గుపాలతోనే ఉద్యమాలు నేర్పిన గడ్డ ఆదిలాబాద్.. కుమ్రంభీం పుట్టిన ఈ గడ్డలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజు వస్తదని కేటీఆర్ అన్నారు. రుయ్యాడ గ్రామంలో రైతుల మీద కేసులు పెట్టారని తెలిసింది. రుణమాఫీ మోసాన్ని నిరసిస్తూ దిష్టిబమ్మ కాలపెడితే కేసులు పెట్టారు. వాళ్లను జైల్లో పెడుతారట.. రైతులు బాధపడాల్సిన అవసరం లేదు. మీ కోసం మేం జైలుకు వెళ్తాం.. మీరు ఇదే విధంగా మాకు శక్తినివ్వండి.. కాంగ్రెస్ నాయకులతో మేం కొట్లాడుతాం.. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమంలో కొట్లాడినట్టే రేపు కూడా పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

**సరిహద్దు రాష్టాల నుంచి మహారాష్ట్రకు డబ్బులు....** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక సరిహద్దులను మూసేయాలని, భద్రతను కట్టుదిట్టం చేయాలని శివసేన నాయకుడు కిరణ్ పావస్కర్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పాలిత రాష్టాలైన తెలంగాణ, కర్ణాటక నుంచి మహారాష్ట్రకు వందల కోట్ల నగదును తరలించే అవకాశం ఉందని కిరణ్ పేర్కొన్నారు. ఈ నగదును మహా వికాస్ అఘాడీకి ఖర్చు పెట్టే అవకాశం ఉందని తెలిపారు. కిరణ్ లేవనెత్తిన అంశం జాతీయ మీడియాలో ప్రచురితం అయింది. ఈ వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ అంశంపై కేటీఆర్ కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంగా మారిందని ధ్వజమెత్తారు. ఆర్‌ఆర్ ట్యాక్స్ నుంచి హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల ఎన్నికలకు నిధులు సమకూర్చుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# రాహుల్ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్

ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కొన్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు. సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు. మా పార్టీ నాయకుడిని చంపిన నిందితుడు సంజయ్ అనుచరుడు కాదని చెప్పగలరా.. సంజయ్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకి క్లారిటీ లేదా.. దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని సమర్థించడం లేదు. నేను ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదు. నాకు నేనుగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. పదేండ్లలో నేను పార్టీని నిలబెట్టాను. రాహుల్ ప్రధాని కావాల్సిందే. నామినేటెడ్ పదవులు మాకు ఇవ్వాలి. పార్టీలో మాదే ఆధిపత్యం ఉండాలి అంటే ఎలా. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా. నా మానసిక పరిస్థితి అర్థం చేసుకోండి. పార్టీ ఫిరాయింపులు జరిగాయో లేదో క్లారిటీ లేకుండా పోతుంది. నేను పార్టీకి అంతర్గతంగా లేఖ రాశాను. ఆవేదన భరించలేక బయటకి చెప్పుకుంటున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## కొత్త రైల్వేలైన్‌తో అమరావతి అనుసంధానం

**అమరావతి:** అమరావతికి రైల్వేలైన్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అశ్వినీ వైష్ణవ్ నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ భాజపా అధ్యక్షురాలు పురంధేశ్వరి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కొత్త రైల్వేలైన్ ఏర్పాటుతో అమరావతి దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం కానుందన్నారు. విశాఖ రైల్వే జోన్ అంశం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ సహా ఇతర అంశాల్లో రాష్ట్ర సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రూ.45,300 కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణం జరగనుందని, 6 ప్రాజెక్టులు బిడ్డింగ్ దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 15 ప్రాజెక్టులు నిలిచిపోయాయని, 75 ప్రాజెక్టులకు భూసేకరణ సమస్యలు, 23 ప్రాజెక్టులకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నాయన్నారు. మొత్తం 95 ప్రాజెక్టులకు వివిధ సమస్యలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికీ 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వేకు సమస్యలు ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టుకు 15 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించా లన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. దాదాపు రూ.18 వేల కోట్లతో పనులన్నీ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లలో రూ.50 వేల కోట్లతో పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం జరగనుందన్నారు. ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ మారనుందని తెలిపారు. ఆక్వా, హార్టికల్చర్ ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక రోజు అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. రాజధాని నుంచి ఏ ప్రాంతానికైనా అనుసంధానం చాలా కీలకమన్నారు. పది రోజుల స్వల్ప వ్యవధిలోనే కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలు కేబినెట్ ముందుకు తెచ్చారని చెప్పారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా పరిటాల మారనుందని కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిటాల వద్ద మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ వస్తుందని వెల్లడించారు. ఏపీలో 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 160కి.మీ వేగంతో వెళ్లేలా సెమీ హైస్పీడ్ రైల్వేలైన్ల నిర్మాణం. మొత్తం మూడు కారిడార్లను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. పరిశ్రమల స్థాపన, ప్రజా రవాణాకు మెరుగైన వ్యవస్థలా ఉంటుంది. బహుళ ట్రాకింగ్ సులభతరంతో పాటు రద్దీని తగ్గిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కేంద్ర రూ.252.42 కోట్లు మంజూరు చేసింది.

## ఐరాసలో సంస్కరణలు తక్షణ అవసరం



అనేక అసమానతలు కూడా కొనసాగుతున్నాయి. వాస్తవానికి, కొత్త రూపాలను, గుణాలను ఆయా దేశాలు స్వీకరించాయి. అభివృద్ధి వనరులు, ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడాన్ని మనం చూడవచ్చు. ప్రపంచీకరణ ప్రయోజనాలు అసమానంగా ఉన్న విషయాన్ని గుర్తించాలి" అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి, అనేక సంక్షోభాలు గ్లోబల్ సౌత్‌పై మరింత భారం మోపాయన్న ఆయన.. ఆరోగ్యం, ఆహారం, ఇంధన భద్రతకు సంబంధించిన ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుర్తించడంలో ప్రపంచం గణనీయంగా వెనకబడిపోయే ప్రమాదం ఉందని ఎస్ జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను సూచించిన ఆయన.. అత్యున్నత సంస్థల యంత్రాంగాలను సంస్కరించాలన్నారు. ప్రత్యేకంగా ఐరాస భద్రతా మండలిలోని శాశ్వత, తాత్కాలిక విభాగాల్లో తక్షణ సంస్కరణలు అవసరమని బ్రిక్స్ వేదికగా ఉద్ఘాటించారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన సరికాదు

మాట్లాడుతూ..ఇళ్లకు వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు ఫిక్స్‌డు ఛార్జీని ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా దాన్ని రూ.50 కి పెంచాలని డిస్కంలు కోరటం సరికాదన్నారు. ఇటీవల కాలంలో విద్యుత్ వినియోగం అనేది చాలా పెరిగిపోయింది. ఎండాకాలం వచ్చిదంటే చాలు 300యూనిట్ల విద్యు త్ వినియోగం సాధారణమైందని పేర్కొన్నారు. ఇది ప్రజలపై పెను భారం మోపుతుంది. వారిని ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. 300 యూనిట్లు పై వాడే మధ్య తరగతి ప్రజలకు దీనివల్ల ప్రతి నెల వేల రూపాయల భారం పడుతుంది. ఇంత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచాలని ప్రతిపాదించటం సమంజసం కాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించిందని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కేవలం ఒక వ్యాపార వస్తువుగా చూడటం దురదృష్టకరమన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. చిన్న పరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు ఇచ్చే కరెంట్ కు ఒకే విధమైన రేటు కట్టటమంటే ఒక విధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లేనని అన్నారు. నిర్ణయం కారణంగా రాష్ట్రంలో ఉన్న ఎస్ఎంఎస్ఈ మొత్తం రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. దాంతో లక్షల మంది ఉపాధి కోల్పోతారు. పరిశ్రమలన్నింటినీ ఒకే గాటున కట్టాలని భావించటం దుర్మార్గం. దీని కారణంగా సిరిసిల్ల, కాటేదాన్ సహా చాలా ప్రాంతాల్లో ప్రభుత్వం ఇచ్చే విద్యుత్ సబ్సిడీలు బంద్ అయ్యే పరిస్థితి ఉంటుంది దీంతో వేలాది మంది ఉపాధి పై ప్రభావం చూపుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో పారిశ్రామిక రంగంలో మందగమనం మొదలైంది. చాలా కంపెనీలు రాష్ట్రాన్ని వీడి వెళ్తున్నాయి. ఫాక్స్ కాన్ లాంటి సంస్థ తన కంపెనీ విస్తరణను విరమించుకుంది. లాంటి పరిస్థితుల్లో పరిశ్రమలను కాపాడుకోవటానికి వీలైనంత వరకు వారికి ప్రోత్సహాకాలు ఇవ్వాలి. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు కూడా ఆగమయ్యే విధంగా విద్యుత్ ఛార్జీలను పెంచాలని ప్రయత్నిస్తోంది. ఉచిత విద్యుత్ భారాన్ని మధ్యతరగతి, చిన్న పరిశ్రమలు, భారీ పరిశ్రమలపై వేయాలని ఆలోచిస్తోంది. వారి ఆనాలోచిత నిర్ణయాల కారణంగా మొత్తం రాష్ట్ర అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉంది. డిస్కంలు ప్రతిపాదించిన 9 ప్రతిపాదనలను తిరస్కరించాలి. డిస్కంలు చేస్తున్న ప్రతిపాదనల వెనుక ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వమే డిస్కంల పేరుతో ప్రజల నడ్డి విరిచేందుకు దొడ్డి దారిలో ప్రయత్నాలు చేస్తోందన్నారు. నిజానికి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అంటూ అధికారంలోకి వచ్చింది. ఎప్పుడు దాన్ని ఎలా అమలు చేయాలో తెలియక అసంబద్ధ నిర్ణయాలు తీసుకొంటోంది. ట్రూ అప్ ఛార్జీలు, తక్షణం విద్యుత్ ఛార్జీల పెంపు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలపై భారాన్ని మోపేందుకు తొందరపడుతోంది. కనుక ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంది. ఇప్పటికే ఈ ప్రభుత్వం విద్యుత్ సరఫరా లో వైఫల్యం చెందటంతో ప్రజలు, రైతాంగం విసిగిపోయి ఉన్నారు. ఇఃుద్యుత్ ఛార్జీల పెంపు ద్వారా జరిగే అనర్థాలను పరిగణలోకి తీసుకోకుండా ఈ ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తోంది.విద్యుత్ ను ప్రజల జీవనాడిగా ఉన్న ఒక ప్రాథమిక హక్కు గా భావించినప్పుడే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయి. రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ అంధకారం అవుతుందన్న విమర్శలకు దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల కరెంట్ ఇచ్చి అవన్నీ తప్పుడు ఆరోపణలని నిరూపించారు. ఃూష్ట్ర రైతాంగానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు నుంచి మొదలుకొని పారిశ్రామిక రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేశాం. క్రమంలో కేసీఆర్ గారు విద్యుత్ రంగంలో ఎన్నో అవరోధాలను ఎదుర్కొని విజయాలు సాధించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 7 వేల మెగావాట్లు మాత్రమే ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లారు. ఃూణ్యమైన విద్యుత్ అందించేందుకు ట్రాన్ ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ఆధునీకరించారు. మొత్తం విద్యుత్ రంగంలోనే సమూలమైన మార్పులు తెచ్చారు. క్రమంలో ఎంత ఖర్చైనా వెనుకడలేదు. పైగా ప్రజలపై భారం అసలే మోపలేదు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా డిస్కంలు విద్యుత్ ఛార్జీల పెంపును ప్రతిపాదించాయి కానీ ఆయన అందుకు ససేమిరా అన్నారు.ట్రూ అప్ ఛార్జీల పెంపునకు కూడా అనుమతి ఇవ్వకుండా దాదాపు 1200 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరించింది.విద్యుత్ అనేది రాష్ట్ర ప్రగతికి ఇంజన్ లాంటిదని ఆయన భావించారు కనుకే విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపలేదు. దాని ఫలితాలు ఇవ్వాళ తెలంగాణలో కనిపిస్తున్నాయి రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా కారణంగా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగింది. ఃూరీ పరిశ్రమలు, (ఎస్ఎంఎస్ఈ) లకు 24 గంటలు కరెంట్ సరఫరా చేయటంతో పరిశ్రమ వర్గాలు సంతోషంగా ఉన్నాయి. ఎస్ఎంఎస్ఈ రంగం లో తెలంగాణ సాధించిన అభివృద్ధి ని ఇటివలే కాంగ్రెస్ ప్రభుత్వమే నివేదిక విడుదల చేసింది. తెలంగాణ అభివృద్ధికి విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సమూల మార్పులు, ప్రజలపై ఎలాంటి భారం పడకుండా చేపట్టిన చర్యలే కారణం. ప్రభుత్వం విద్యుత్ ను కేవలం ఒక వ్యాపార వస్తువు గా చూడటం దురదృష్టకరం. లాంటి విద్యుత్ విషయంలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పరిశ్రమలు (ఎస్ఎంఎస్ఈ), గృహాలకు విద్యుత్ ఛార్జీలు అడ్డగోలుగా పెంచితే మొత్తం ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుంది.గతంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఐఅఖీ గారు, అప్పటి డిస్కం లు ప్రజల పైన విద్యుత్ చార్జీల భారాన్ని వేయలేదు. ప్రభుత్వం బాధ్యత మరిచి అడ్డగోలుగా డిస్కంల ద్వారా చేయిస్తున్న ఈ ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించాలని బాధ్యత కలిగిన ఈఆర్సీ ఈ విషయంలో ప్రజలు, రాష్ట్రం క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలనీ బీఆర్ఎస్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని వేముల తదితరులు విన్నవించారు.

## కాశ్మీర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

శ్రీనగర్: జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. పుల్వామాలోని స్థానికులపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. గురువారం ఉదయం జిల్లాలోని త్రాల్ ప్రాంతంలో జరిపిన కాల్పుల్లో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బటాగుండ్ గ్రామంలో టెర్రరిస్టులు కాల్పులు జరపడంతో బిజ్నోర్‌కు చెందిన శుభమ్ కుమార్ చేతికి బుల్లెట్ గాయమైందని అధికారులు వెల్లడించారు. ఉగ్రవాదుల కోసం ఆర్మీ అధికారులు గాలిస్తున్నారు. ఆదివారం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు కార్మికులు, ఒక వైద్యుడు మరణించిన ఘటన తీవ్రకలకలం రేపింది. నాలుగురోజుల్లోనే మరోసారి దాడికి పాల్పడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వారంరోజుల్లో ఉగ్రవాదులు మూడుసార్లు కాల్పులకు పాల్పడటం కలకలం రేపింది.

## ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

**న్యూఢిల్లీ:**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అమరావతికి 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రాజధాని నిర్మాణం జరుగనుండడంతో రైల్వే లైన్ మరింత దోహదపడనుంది రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నది పై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఏపీలో కొత్త రైల్వే లైన్ అమరావతి మీదుగా ఎర్రుపాలెం నుంచి నంబూరు మధ్య ఏర్పాటు కానుంది. ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమర లింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది. బిహార్‌లో రూ.4,553 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నర్కతియాగంజ్-రక్సాల్- సీతామఢీ-దర్భంగా; సీతామఢీ-ముజఫర్‌పుర్ కారిడార్ డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. మొత్తంగా 256 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టుతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరనుంది. ఏపీ, బిహార్‌లలో చేపట్టే ఈ రైల్వే ప్రాజెక్టులను నాలుగేళ్లలో పూర్తి చేయనున్నారు. అంతరిక్ష రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రూ.1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఫండ్ దాదాపు 40 స్టార్టప్‌లకు తోడ్పాటు అందించే అవకాశం. అంతర్జాతీయంగా పోటీతత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ప్రోత్సహం కల్పించేలా ఈ నిధి ఉపయోగపడనుంది.

## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

# నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు అన్యాయం జరగనివ్వను

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు



**పెద్దపల్లి, అక్టోబర్ 24 ( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గురువారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మార్కెట్ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు అనే పదానికీ తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాలతానని, సన్న రకాల ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఏమ్మెల్యే స్పష్టం చేశారు.సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు




సృష్టిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగిన తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారి 21వ అఖిల భారత పశుగనన తెలంగాణ వారి వాల్ పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు మరియు పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం

- ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి
- ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దిక్సూచిలా ఉంటుంది
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడి

**కరీంనగర్ టౌన్, అక్టోబర్24(ది క్రైమ్ న్యూస్):** సుడా పరిధిలోని ప్రజలు ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని,ఎల్ఆర్ఎస్ ఉంటేనే నూతన ఇంటి నిర్మాణం కోసం అనుమతి పొందే అవకాశం ఉంటుందని, ఎల్ఆర్ఎస్ కటాఫ్ తేదీ ముగిస్తే మళ్ళీ అవకాశం వచ్చేంత వరకు వేచి చూడాల్సి వస్తుందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని రోడ్లు భవనాల అతిథి గ్రహంలో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడారు.26-08-2020 తర్వాత వ్యవసాయ భూముల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చేసుకునే అవకాశం కానీ బిల్డింగ్ పర్మిషన్ కానీ తీసుకునే అవకాశం లేదన్నారు. అప్రూవల్ లేఅవుట్ ప్లాట్ లకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సుడా పరిధిలో ఇప్పటివరకు ఇంకా ఇరవై ఒక్క వేల అప్లికేషన్లు పెండింగ్లో ఉన్నాయని, పెండింగ్ అప్లికేషన్ల క్రమబద్ధీకరణ కోసం త్వరితగతిన క్లియర్ చేసుకోవాలని ప్రజలకు సూచించారు.సుడా అప్లికేషన్ లను సవరించడానికి,అనుమతి కోసం, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు లాగిన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇక 1997 తరువాత మాస్టర్ ప్లాన్ రూప కల్పన జరుగలేదని మాస్టర్ ప్లాన్ ను నగరంతో పాటు శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో త్వరితగతిన అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.మాస్టర్ ప్లాన్ అమలులోకి వస్తే జోనింగ్ వ్యవస్థ ఏర్పడుతుందని, రెసిడెన్షియల్ జోన్, కమర్షియల్ జోన్, ఇండస్ట్రియల్ జోన్ లుగా విభజించి ఎవరు ఏ పరిధిలోకి వస్తారో పూర్తిగా దాని ప్రకారం నిర్మాణాలకు అనుమతి లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈనెల చివరి లోపు మాస్టర్ ప్లాన్ పై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ మరియు ఎమ్మెల్యేల సమయం తీసుకొని అధికారుల సమక్షంలో ప్రజాభిప్రాయసేకరణ కోసం సమావేశం ఏర్పాటు



చేస్తామన్నారు.ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దిక్సూచిలా ఉంటుందన్నారు .వ్యవసాయ భూములలో రైతు భరోసా,రుణమాఫీ,ఉచిత విద్యుత్ సౌకర్యాలు పొందుతూ,కమర్షియల్ ఫాంస్ గా,రిసార్టు లుగా వ్యాపారం చేసుకునే వారు సుడా పర్మిషన్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇక అంగారికా టౌన్ షిప్ లో ప్లాట్లు కొన్న వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.గతంలో వేలం ద్వారా వచ్చిన నిధులతో గత పాలకులు అభివృద్ధి చేయాల్సి ఉండే చేయకపోవడం వల్ల వేలంలో ప్లాట్లు కొన్న వారంతా సొసైటీగా ఏర్పడి పలుమార్లు మాదృష్టికి తీసుకు రావడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం రెండు కోట్లతో పనులు చేయడానికి టెండర్లు పిలిచామని వెంటనే పనులు ప్రారంభిస్తామని ఈ పనులు పూర్తయ్యే లోపు మిగితా నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నార.ప్రభుత్వంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పలు కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి సహకరించి, ఇప్పుడు గత నాలుగు నెలలుగా సుడా చైర్మన్ గా తన పనితీరును ఎప్పటికప్పుడు మీడియా ద్వారా చేరవేస్తున్న మీడియా ప్రతినిధులందరికీ కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో సుడా అభివృద్ధికి అందరి సహకారం అవసరమని,అందరూ ఎల్లవేళలా సుడాభివృద్ధికి సహకరిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో సయ్యద్ ఖంరొద్దిన్,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,లయక్,షబానా మహమ్మద్రజితా రెడ్డి,ముల్కల కవిత,తిరుమల,హసీనా, మహాలక్ష్మి,మాసుంఖాన్,సత్యనారాయణ రెడ్డి,కిరణ్ రెడ్డి,సుదర్శన్,షేహెన్షా,అస్తపురం రమేష్,కొట్టెప్రభాకర్,బషీర్,భారీ,ఖలీల్,నదీమ్,తమ్మడి ఎర్రా తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేయకుండ కుంటిసాకులు చెబుతున్న

# కాంగ్రెస్ హామీలు అమలు చేయలేకే హైడ్రా డ్రామా

### పట్టాదారులు ఓటరుగా నమోదు చేసుకోవాలి - బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** ఖరీఫ్, రబీ రెండు సీజనులు పూర్తయినా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రూ.15వేల పంటపెట్టుబడి మాత్రం రైతులకు రాలేదని భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ, రాష్ట్రంలో రుణమాఫీ ఎంతమంది రైతులకు ఇచ్చారని నిలదీశారు. రేషనుకార్డు లేదని, ఆదాయ పన్ను, తదితర కారణాలు చెప్పి అనేకమంది రైతులకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టాపాసుపుస్తకం ఉన్న ప్రతీ రైతుకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు.

**రాహుల్ గాంధీ హామీలు ఉత్తవే :** ఎన్నికల సందర్భంగా వరంగల్లో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీ పథకాల అమలు గురించి హామీ ఇచ్చారని, అందులో ఒకేఒక్క హామీ అమలువుతోందన్న ఆయన, మిగతా అయిదు గ్యారెంటీల అమలు నుండి తప్పించుకోవడానికి హైడ్రా, మూసీ నది ప్రక్షాళన పేరుతో నాటకాలుడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఇచ్చిన హామీలకే దిక్కులేదని ఎద్దేవ చేశారు.

**ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం :**రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన పంటను ప్రైవేటు దళారులకు అమ్ముకునే పరిస్తితి దాపురించిందని, కొనుగోలు సెంటర్ల ప్రారంభం పేరుతో ఎమ్మెల్యేలు కాలాయాపన చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు. రైతుబంధు, రైతుభరోసా పథకాలు అమలు చేస్తారా లేదా అని ఆయన కాంగ్రెస్ సర్కారును సూటిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, ఠాకూర్ రాంసింగ్,శనిగరపు రమేష్, అక్కెపల్లి క్రాంతి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, ఎండి ఫహీం, మొలుగూరి రాజవీరు, జంగ చక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, పుట్ట రవి, పెండ్యాల కుమార్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, కొమిరిశెట్టి రమేష్, శాతరాజు నరేష్, మోర మనోహర్, భూషనవేని శ్రీనివాస్, బండ కరుణాకర్, ఠాకూర్ సతీష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో పెద్దపెల్లి జిల్లా వాసులకు చోటు





**పెద్దపల్లి అక్టోబర్ 24 (ది క్రైమ్ న్యూస్ )** తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో పెద్దపల్లి జిల్లా వాసులు నగునూరి శ్రీనివాస్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మరియు బండారి రాజ్ కుమార్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బైరశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో జరిగిన మీసేవ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీని నియమించి, రాష్ట్రవ్యాప్తంగా మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ ఎస్ డి కి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి కమిటీలో పెద్దపెల్లి మీసేవ నిర్వాహకులు నగునూరి శ్రీనివాస్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఓదెల మండలానికి చెందిన బండారి రాజ్ కుమార్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడంతో రాష్ట్ర కమిటీ లో జిల్లాకు ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా మీసేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని శ్రీనివాస్,రాజ్ కుమార్ తెలిపారు.ఈ నియామకానికి సహకరించిన పెద్దపెల్లి జిల్లా మీసేవ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ





**కూకట్ పల్లి అక్టోబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప వరం అని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన దాదాపు15 మంది కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు 5 లక్షల 90వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూకట్‌పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి పోలీసుస్టేషన్‌ను సందర్శించిన

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ ఏ సి పి జి కృష్ణ ,గాయత్రి విద్యనికేతన్ విద్యార్థ లను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో చేసే కార్యక్రమాలు అదేవిధంగా పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రిసెప్షన్ నీస్టు నుండి మొదలుకొని వివిధ కేసులకు సంబంధించిన రిజిస్టర్లు, వివిధ కేసుల్లో నేరం చేసిన నిందితులు తప్పించుకోకుండా ఉండేందుకు లాకప్ లో భద్రంగా ఉంచేందుకు వీలుగా లాకప్ లు ఉపయోగపడతాయని, ఆయుధాల గురించి సమాచారం అందించారు.పోలీస్ హెూంగార్డ్ సిబ్బంది నుండి మొదలుకొని ఉన్నత స్థాయి డిజిపి అధికారుల హెూదాలను విద్యార్థులకు ఏసిపి గజ్జి కృష్ణ వివరించారు. విద్యార్థి దశలో గురువులు నేర్పించి పాఠాలను శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. నేటి సమాజంలో నిత్యం సైబర్ క్రైమ్ నేరస్తులు వివిధ మెసేజ్ ల రూపంలో, అనేక గిఫ్ట్ ల రూపంలో మెసేజ్ లు పంపుతున్నారని, ఆ మెసేజ్ లు వచ్చినప్పుడు మీరు కానీ, మీ తల్లిదండ్రులు కానీ ఆ మెసేజ్ లపై క్లిక్ చేయకుండా తద్వారా ఆర్థికంగా నష్టపోకుండా వివరించాలని ఏసిపి వివరించారు.ఎలాంటి ప్రలోభాలకు ప్రలోభాలకు లొంగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని గంజాయి, డ్రగ్స్, లాంటి మత్తు పదార్థాల నుండి విద్యార్థులు బాల్య దశ నుండే మత్తు పదార్థాలకు లోబడకుండా అవగాహన కల్పించారు. ఎక్కడ నేరం జరిగిన వివిధ ప్రాంతాల్లో అల్లరి మూకలు అనేక సమస్యలు సృష్టించే సమయాలను అక్కడికి పోలీసులు చేరుకొని ప్రజలకు ఎలాంటి ప్రాణ , ధాన , మాన నష్టాలు కలగకుండా చూసేది పోలీసులు అని ఎసిపి గజ్జి కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు కొండపాక ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ఎస్సై లక్ష్మణరావు, పాల్గొన్నారు.

## కుటుంబం అంతా

# జగన్..మాయ !

జగన్ అంతరంగం ఏమిటో బయటపడ్డది. చెల్లికి తల్లికి వాటా చెల్లించకుండా కేసులు వేసిన ఘనుడు ..ప్రజలకు మేలు చేస్తాడని, చేశాడని అనుకోవడం భ్రమే అవుతుంది. నీకింత..నాకింత అన్న చందంగా ఐదేళ్ల రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ ఓ మంచి నేతగా మాత్రం నిరూపించుకోలేక పోయారు. అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఎపిని దేశంలోనే అగ్రభాగానా నిలిపే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయలేదు. రాజధాని అన్నది లేకుండా చేశారు. అభివృద్ధి అన్నది లేకుండ ఆచేశారు. బటన్ నొక్కుడే అభివృద్ధి అని భ్రమింప చేశారు. విశాఖలో రాజసౌధాలు నిర్మించుకున్నారు. తానే మళ్లీ ముఖ్యమంత్రి అయి..అందులో విలాసాలు సాగించాలని అనుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ప్రజలను ఓటింగ్ యంత్రాలుగా గుర్తించి వారికి తాయిలాలు పంచి, వారినుంచి ఓట్లు పొందాలని చూశారు. కానీ ప్రజలు జగన్ నైజాన్ని గమనించి గట్టిగా బుద్ధి చెప్పారు. ఇంతటి వికృత ప్రవర్తన కలిగిన వ్యక్తి.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును భ్రష్టు పట్టించారు. తండ్రిలా జగన్ ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదు. ప్రజలను దూరం పెట్టారు. ఇప్పుడు అధికారం పోగానే నా ప్రజలో అంటూ పొలోమని పోవడం..పరామర్శించడం మాత్రం నేర్చుకున్నారు. ఇలా నమ్మిన ప్రజలే జగన్‌ను గద్దె నెక్కించిన పాపానికి ఐదేళ్లపాటు అష్టకష్టాలు అనుభవించారు. రాజధాని లేకుండా పోయింది. అడుగు మేర రోడ్డు కూడా పడలేదు. లిక్కర్, ఇసుక, భూముల దోపిడీ జరిగింది. ఈ విషయంలో ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇంతలా విపరీత ప్రవర్తన ఉన్న జగన్ తన చిన్నాన్న మర్డర్ కేసును తేల్చాలని ఏనాడూ భావించలేదు. ఇప్పుడు కుటుంబానికి న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదు. అందుకే జగన్ చుట్టూ ఇలాంటి వారే చేరారు. మాట తప్పను.. మడమ తిప్పను అని పదేపదే చెప్పే వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లి, చెల్లి విషయంలోనే మాట తప్పి, మడమ తిప్పారు. ప్రేమతో చెల్లికి ఆస్తులు ఇస్తానని అవగాహన ఒప్పందం కుదుర్చుకుని మరీ ఇప్పుడు తూచ్ ఇవ్వనుపో అన్నారు. రాజకీయంగా విభేదించారన్న కారణంగా తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై ఏకంగా కోర్టుకెక్కారు. షర్మిల రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆరోపణలు చేసి తన పరువు, ప్రతిష్ఠలను దెబ్బతీశారని, ఆమెకు తనపై ప్రేమ లేదని తేలిందని, అందువల్ల చెల్లికి ఇచ్చిన గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేసుకుంటున్నానని వెల్లడించారు. ఆమెను దూరం పెట్టిందే జగన్. ఆమెను రాజకీయంగా దూరం చేసి, ఏకాకిని చేసిన తరవాతనే షర్మిల తెలంగాణలో కాలు మోపారు. తల్లిని పార్టీ బాధ్యతల నుంచి దూరం చేశారు. ఇవన్నీ కూడా కావాలనే చేసిన జగన్ ఇప్పుడు ఆస్తుల విషయంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తారని అనుకోవడం మనదే తప్పు. జగన్ ప్రజల ఆస్తులనే తనవిగా చేసుకున్న తీరును గత ఐదేళ్లలో చూశాం. ఎపిని 50 ఏళ్లపాటు వెనక్కి నెట్టారు. ఫ్యూడల్ మనస్తత్వంతో పాలన చేసే వారికి తరతమ భేదాలు ఉండవు. అందుకే ఇప్పుడు ఇంట్లోనూ వాటాలు, ఆస్తుల గొడవలు సృష్టించారు. ఇలాంటి వారు ఎంతకైనా తెగిస్తారని షర్మిల అంటూనే ఉన్నారు. ప్రేమానుబంధాలతో ఆస్తుల్లో వాటా ఇచ్చారన్న కృతజ్ఞత లేకుండా షర్మిల తనకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిందని జగన్, భారతిలు పేర్కొన్నారు. అంతేగాకుండా అవాస్తవాలు, తప్పుడు ప్రకటనలు చేశారని పేర్కొన్నారు.ఈ చర్యలు తనను రాజకీయంగా వ్యతిరేకించడంతోపాటు వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీశాయన్నారు. అంతేగాకుండా అన్నాచెల్లెళ్ల అనుబంధంపై ప్రభావం చూపి ప్రేమ, అనుబంధాలను తగ్గించేలా చేశాయన్నారు. రాజకీయ ప్రేరేపితురాలైన చెల్లి వ్యక్తిగతంగాను బురద చల్లారని, దీంతో ఆవేదనకు గురైన తాను తమ మధ్య ఎలాంటి ప్రేమ మిగలలేదని గుర్తించినట్లు తెలిపారు. అందుకే చెల్లికి ఇవ్వాలన్న వాటాలు ఇవ్వడానికి చేసిన అవగాహన ఒప్పందం, తల్లికి గిఫ్ట్‌డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. షర్మిల దురుద్దేశపూరిత చర్యల ద్వారా వాటాల బదలాయింపు అక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. నిజమే రేపు..ఓటర్లు కూడా తమకు ఓటేయలేదని వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పించబోనని కూడా జగన్ చెప్పే ఆస్కారం ఉంది. జగన్ ప్రవర్తనను గుర్తించి ఓటర్లు ఇప్పటి నుంచే జాగ్రత్తగా ఉండాలి. తన ప్రయోజనాలకు భిన్నంగా ఉండే ఎవరిని కూడా జగన్ క్షమించరు. వారు కుటుంబ సభ్యులైనా, రాజకీయ నేతలైనా, ప్రజలైనా జగన్‌కు ఒక్కటే. ఐదేళ్ల పాలనలో ఇదే అనుసరించారు. ఇప్పుడు కుటుంబంలో అనుసరిస్తున్నారు. చెల్లి షర్మిలకు ఆస్తి పంపకాల్లో భాగం ఇవ్వడానికి కుదిరిన ఒప్పందంలో భాగంగా ట్రస్టీగా తల్లి విజయమ్మ పేరుతో గిఫ్ట్‌డీడ్ చేసిన జగన్ ఇప్పుడు దాన్ని రద్దు చేసుకుంటాననంటున్నారు. గిఫ్ట్‌డీడ్‌లో పేర్కొన్న ఆస్తులను ఆటంకాలు లేకుండా అనుభవించవచ్చని, ఇందులో దాతతోపాటు ఎవరూ జోక్యం చేసుకోరనేది ఒప్పందంలో కీలకాంశం. అయితే తనతో సహా ఎవరూ ఆస్తి పంపకాల్లో జోక్యం చేసుకోరని హామీ ఇచ్చాక దానికి విరుద్ధంగా రద్దు చేసుకోవడం చెల్లదని న్యాయనిపుణులు చెబుతున్నారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా.. సోదరుడు జగన్ అన్యాయం చేశారని మరోవైపు వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అరకొర ఆస్తులిచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, ఆస్తుల పంపకానికి సంబంధించి తనతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకో వాలంటే.. జగన్‌కు, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మొత్తంగా జగన్ ఆస్తుల గొడవ కారణంగా ఆయన మనస్తత్వం ప్రజలకు అర్థం అయివుండాలి. ఐదేళ్లుగా అనుభవంలోకి వచ్చి ఉండాలి. అందువల్ల ఎపి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. జగన్ లాంటి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రాజకీయాల్లో త్యాగాలు చేయని వారిని కూడా ప్రజలు ఆదరించరాదు.

# కెనడా ప్రధాని ట్రుడోపై అసంతృప్తి జ్వాల

### వివాదమవుతున్న పలు నిర్ణయాలుం- సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిరసన గళం - వచ్చే ఎన్నికల్లో విజయం అనుమానమన్న సర్వే



**న్యూఢిల్లీ:** కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రకటనలు దేశంలో తీవ్ర అసంతృప్తిని కలుగ చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ వ్యతిరేక వైఖరి పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అందుకే ఆయన రాజీనామా చేయాలని 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఓ క్లోజ్డ్‌డోర్ సమావేశం నిర్వహించింది. ఈ ఏడాది జూన్, సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతినడానికి ప్రధాని ట్రూడో వైఖరే కారణమని అందులో సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. దీనిపై ట్రూడో సన్నిహితుడిగా పేరున్న ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ మాట్లాడుతూ ఇది చాలా రోజులుగా నలుగుతున్న విషయం. ప్రజలు దీనిని బయటపెట్టడం అవసరం. ఎన్నికల్లో ఏం జరిగింది అనే విషయాన్ని ఎంపీలు నిజాయతీగా ప్రధానికి వెల్లడించారు. ఆయనకు వినడం ఇష్టం ఉన్నా లేకపోయినా వారు మాత్రం చెప్పేశారని రిపోర్టర్ల వద్ద వ్యాఖ్యానించారు. ట్రూడో రాజీనామా చేయాలన్న లేఖపై మొత్తం 153 మంది ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని కెనడా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వెల్లడించింది. అక్టోబర్ 28 వరకు డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి ఇది మరింత సవాలుగా మారనుంది. జూన్, సెప్టెంబర్ ఎన్నికల్లో లిబరల్స్ బలమైన రెండు స్థానాలను కోల్పోయారు. అంతేకాదు.. పార్టీ వచ్చే ఎన్నికలకు చేసే సన్నాహాలు కూడా దారుణంగా ఉన్నాయని ఎంపీలు అభిప్రాయపడ్డారు. పార్టీ ఎంపీ ఎరిస్కిన్ స్మిత్ మాట్లాడుతూ పరిస్థితులను చక్కదిద్దడానికి ట్రూడోకు ఇంకా సమయం ఉందని వ్యాఖ్యానించారు. మీ సహచరులు అసంతృప్తి వ్యక్తంచేసినప్పుడు దానిని వినడం చాలా ముఖ్యమన్నారు. ఈ సమావేశ సమయంలో ట్రూడో విలేకర్లతో మాట్లాడుతూ తాము బలంగా, సమష్టిగా ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలకు తానే నాయకత్వం వహిస్తానని వెల్లడించారు. చాలాకాలం లిబరల్స్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడిపిన ఎన్‌డీపీ కూడా ఈసారి బ్రిటిష్ కొలంబియా ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతింది. అక్కడ కన్జర్వేటివ్ పార్టీ ఎవరూ ఊహించని స్థాయిలో బలపడింది. ఇటీవల నానోస్ రీసెర్చి సర్వేలో అక్టోబర్ 15 నాటికి ప్రజల్లో 39శాతం మద్దతు కన్జర్వేటీవ్‌లకు ఉండగా.. లిబరల్స్‌కు కేవలం 23శాతం మాత్రమే ఉన్నట్లు వెల్లడైంది. ఇక న్యూడెమోక్రాట్స్‌కు 21శాతం మంది సానుకూలంగా ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకొని భారత ప్రభుత్వ ఏజెంట్లు పనిచేస్తున్నారని, వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగులతో సంబంధాలున్నాయని కెనడా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి కేవలం తమవద్ద గతంలో నిఘా సమాచారం మాత్రమే ఉందని ప్రధాని జస్టిన్ ట్రూడో ఇటీవల అంగీకరించారు. ఈ ఆరోపణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇదిలావుంటే వలసల నియంత్రణకు కెనడా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశంలోకి అనుమతించే వలసదారుల సంఖ్యను భారీగా తగ్గించేందుకు సిద్ధమైంది. మరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి వార్తాపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాల ప్రకారం.. 2024లో 4,85,000 మందిని శాశ్వత నివాసితులుగా కెనడా గుర్తించింది. అయితే, 2025లో ఈ సంఖ్య 3,80,000లకు మాత్రమే పరిమితం చేసింది. 2027 నాటికి 3,65,000 మందికి మాత్రమే ప్రవేశం కల్పించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'కెనడాలో తాత్కాలిక విదేశీ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నాం. కంపెనీలకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలు తీసుకురానున్నాం. నియామకాల విషయంలో కంపెనీలు స్థానికులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదో వెల్లడించాల్సి ఉంటుంది' అని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏడాది కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో చేపట్టిన సర్వేల్లో ట్రూడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వం వెనకంజలో ఉంది. వలసల కారణంగా నిరుద్యోగం పెరిగి పోతుండటంతో పాటు, దేశీయంగా ఇళ్ల కొరత విపరీతంగా ఉంది. దీంతో అధికార ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఇటీవల విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్లు, వర్కర్లకు పని అనుమతులపై మరిన్ని ఆంక్షలు తీసుకురానున్నట్లు ప్రకటించింది. తాజాగా వలసదారుల సంఖ్యను తగ్గించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు



హైదరాబాద్,అక్టోబర్24(ఆర్ఎన్ఎ): లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తనని లైంగికంగా వేధించారన్న మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ కూడా పొందారు. తాజాగా మరోసారి తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో జానీ మాస్టర్ పరిచయ మయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ వ్యానిటీ వ్యాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు. వేధింపులు భరించలేక జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశాను. అయినా సొంతంగా పని చేసుకోనివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రానీయకుండా ఇబ్బంది పెట్టాడని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు.

## అభివృద్ధిలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్

# మార్క్

- హెచ్ఎండిఏ నిధులు రూ.11 కోట్లతో టెండర్లు-త్వరలోనే పనులకు శ్రీకారం
- మంజూరైన సివిల్ వర్క్ నిధుల వివరాలు
- రా చెరువు - రూ.5 కోట్లు
- సుద్దకుంట - రూ.3 కోట్లు
- అల్మాస్ కుంటా రూ.2.50 కోట్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న బోడుప్పల్ నగర వాసులు

- గతంలో చెరువులకు ఊరి...!
- నేడు చెరువులకు ఊపిరి పోసి జలాశయాలకు పూనర్జీవం



**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలితంగా నగరంలోని చెరువులకు మహర్దశ రానుంది. బోడుప్పల్ చెరువుల రూపు రేఖలు పూర్తిగా మారిపోయి పునర్ వైభవం సంతరించు కోనున్నాయి... బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే చెరువుల సుందరీకరణ కోసం హెచ్ఎండిఏ నిధులు మంజూరు అయ్యేలా చోరవ తీసుకుని బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సుద్దకుంట, రా చెరువు, అల్మాస్ కుంటా చెరువులను సుందరీకరించే ప్రక్రియలో భాగంగా మొదటి దశ పనుల్లో భాగంగా ట్రాక్ నిర్మాణం కోసం రూ 11 కోట్ల నిధులతో టెండర్లు పిలవడం జరిగింది. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే ట్రాక్ నిర్మాణం పూర్తి చేసిన అనంతరం రెండో దశ పనులు కూడా పూర్తి అయ్యేందుకు కృషి చేస్తానని అజయ్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషి ఫలితంగానే నేడు ఈ నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.

**గతంలో చెరువులకు ఊరి...!**
**నేడు పచ్చదనంతో జలాశయాలకు ఊపిరి**

గత పాలనలో బోడుప్పల్ కార్పొరేషన్ చెరువులకు ఉరేసేలా పాలకుల తీరు ఉండే కానీ మేయర్‌గా తోట కూర అజయ్ యాదవ్ భాద్యతలు స్వీకరించిన వెంటనే చెరువులకు ప్రాణం పోసేందుకు శ్రమించి కార్యదీక్షతో ముందుకు సాగి అధికారులను వదే పదే కలుస్తూ నిధులు మంజూరు కావడంలో మేయర్ అజయ్ యాదవ్ కీలక భూమిక పోషించారు. నాడు వాళ్ళు చెరువులతో రాజకీయాలు చేశారు. మేము చెరువులకు ఊపిరి పోసి జలాశయాలకు పూనర్జీవనం అందిస్తున్నా మని అన్నారు. మొదటి దశ పనులు పూర్తి కాగానే మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

# చెత్త తరలింపులో నిర్లక్ష్యం వద్దు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకులతో పాటు ప్రభుత్వ అధికారులు ఎంతో కీలకం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**హైదరాబాద్:** నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులపై, పెండింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకుల తో పాటు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. చెత్త తరలింపులో నిర్లక్ష్యం వద్దు చెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగితే చర్యలు తప్పవు. ఓపెన్ జిమ్ లను సక్రమంగా నిర్వహించాలి... కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్, పార్కులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలి. అదేవిధంగా పార్కుల్లో అవసరానికి అనుగుణంగా ఒకటి లేదా రెండు హై మాస్ లైట్లను ఏర్పాటుచేయడంతో పాటు ఉచిత మంజీరా నీటి కనెక్షన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలలో ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తిచేయాలి... వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కాలనీలలో తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్సారం చేయకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలి. అదేవిధంగా ప్రగతి నగర్ స్మశాన వాటికలో బోరివెల్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు వాటి నిర్వహణపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, ఇంచార్జ్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు....



# వ్యభిచారానికి పాల్పడుతున్న పలువురు మహిళలు, ట్రాన్స్ జెండర్‌ల అరెస్ట్

## అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు: ఏ.సి.పి శ్రీనివాస రావు

**కూకట్ పల్లి అక్టోబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** వీధి వ్యభిచారాన్ని నిరోధించడం పై ప్రత్యేక దృష్టి సారించిన కూకట్ పల్లి డివిజన్ పోలీసులు బుధవారం రాత్రి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్, లా %డ% ఆర్డర్ బృందాలు ఆధ్వర్యంలో జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ లో భాగంగా కూకట్‌పల్లి భాగ్యనగర్ బస్టాప్ తో పాటు కేపిహెచ్బి మెట్రో స్టేషన్ పరిధిలో తనఖీలు నిర్వహించారు. బాలానగర్ జోన్ డిసిపి కె. సురేష్ కుమార్, సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో లా %డ% ఆర్డర్ సిబ్బంది, ఎ.హెచ్.టి.యూ బృందం, కార్ యూనిట్ సిబ్బంది ఉన్నారు. కానిస్టేబుల్ నుండి ఏ.సి.పి స్థాయి అధికారుల వరకు మొత్తం 49 మంది పోలీసు సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఆపరేషన్ ఫలితంగా, వీధి వ్యభిచారంలో పాల్గొన్న 31 మంది మహిళలు, నలుగురు లింగమార్పిడి వ్యక్తులు పట్టుబడ్డారు. వీరి పై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో నాలుగు కేసులు, కేపిహెచ్‌బి పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, 1956 కింద నమోదైంది. పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ కోసం కూకట్‌పల్లి మండలం తహశీల్దార్ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్బంగా ఏ.సి.పి శ్రీనివాస రావు మాట్లాడుతూ వ్యభిచారం నిర్వహిం చడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం పై ప్రత్యేక నిఘా పెట్టామని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో పౌరులు ఫిర్యాదు చేయాలని సూచించారు.



# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి: జిల్లా కలెక్టర్

- పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పిల్లలకు అందించే భోజనం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలి
- పాలకుర్తి మండలం లోని పలు పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుక్కల గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్, జయ్యారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పాఠశాలల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రం చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల పారిశుధ్యం పై పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు అందించే మధ్యాహ్నం భోజనం, అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు,తదితర వాటి విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని , బేస్ లైన్ టెస్ట్ సమర్థవంతంగా నిర్వహిస్తూ క్రమ పద్ధతిన




విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. పాఠ్యాంశాల బోధనకు ఉపాధ్యాయులు సమర్థవంతమైన టీ.ఎల్.ఎంలను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.పుట్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ సేవలను కచ్చితంగా అమలు చేయాలని, ఓపి సమయాలు వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను తనిఖీ చేసి పేషంట్ లకి అందుతున్న సేవలు అడిగి,తగు మందులు ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి లంబాడి తండా వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రామగుండం కార్పొరేషన్ లో ఉన్న ఐటిఐ కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు.వాతీర్ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు

## గ్రంథాలయ ఛైర్మన్ అన్నయ్య గౌడ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గా నియమించబడ్డ అన్నయ్య గౌడ్ పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అన్నయ్య నియమాకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా ఇలా కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలోపెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్, గౌడ సంఘం నాయకులు పడాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# గీత కార్మికుల రక్షణే ధ్యేయంగా కాటమయ్య రక్షణ కవచాలు: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 250 మంది కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్లను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... కల్లు గీత ప్రమాదకరమైన వృత్తని, తాటి చెట్లు ఎక్కి దిగేటప్పుడు ప్రమాదవశాత్తు జారిపడిన సంఘటనలు అనేకమని, ఈ ప్రమాదాల్లో కొందరు గాయపడగా, మరి కొందరు మృత్యువాత పడ్డారని,ఇక నుంచి ఏ ఒక్క గీత కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండాలని మానవీయ కోణంలో ఆలోచించి ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను తయారు చేయించిందని పేర్కొన్నారు.రక్షణ కవచం ద్వారా 6పరికరాలున్న కిట్‌ను ప్రతి గీత కార్మికునికి అందిస్తున్నామన్నారు. నియోజక వర్గంలో 1600 మంది గీత కార్మికులుండగా, తొలి దశలో 250 మందికి రక్షణ కవచాలు అందించామని, రెండో విడతలో మిగితా వారికి అందించేందుకు ప్రయత్నిస్తామని, ప్రమాదాల నివారణ కోసం గీత కార్మికులు తప్పనిసరిగా రక్షణ కవచాలను ధరించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. కిట్లను విడుతల వారీగా అందరికీ అందజేస్తామని, ఎవరు నిరుత్సాహ పడవద్దని అన్నారు. బీసీ సంక్షేమశాఖ జిల్లా అభివృద్ధి అధికారి అనిల్, ఎం.ప్రకాశ్ మాట్లాడుతూ.... వచ్చే నవంబర్ మాసాంతంలోగా గీత కార్మికులందరికీ రక్షణ కవచాలు పంపిణీ చేస్తామని, రక్షణ కవచాల పంపిణీలో మానకొండూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, ఒగ్గె దామోదర్, , బత్తిని శ్రీనివాస్ గౌడ్, పడాల శంకరయ్య, గోపు మల్లారెడ్డి, గోపగోని బస్వాగౌడ్, నోముల అనిల్, ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి పి.శ్రీనివాస్ రావు, సర్కిల్ ఇన్ స్పెక్టర్ సాయిబాబా, బీసీ సంక్షేమశాఖ ఏపీసీడబ్ల్యూ టి.సంపూర్ణ, హెచ్.డబ్ల్యూవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని గొల్లపల్లి, నేదునూరు, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూరు, రాంహనుమాన్ నగర్, జూగుండ్ల గ్రామాలలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ... రైతుల ప్రయోజనాలే ముఖ్యమని భావించి ఆర్థిక భారం ఎంతైనా ప్రభుత్వం ధాన్యం సేకరిస్తోందని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఇబ్బందులకు గురికాకూడదని, నియోజకవర్గంలో ఐకేపీ, సింగిల్ విండోల ద్వారా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే వేగవంతం చేసిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు.కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి అనిల్, డి.శ్రీనివాస్ రావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పింగళి కృష్ణారెడ్డి, రెడ్డి గాని రాజు, గంగుల లక్ష్మారెడ్డి, ఉప్పులేటి సతీష్, వద్లకొండ తిరుపతి, బండిపల్లి తిరుపతి, బోయిని అంజయ్య, వేల్పుల యాదవ్, జంగ రామకృష్ణారెడ్డి, మణికంఠ రెడి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు

**కరీంనగర్ ప్రతినిధి అక్టోబర్ 24(క్రైమ్ న్యూస్):** ఫుట్బాల్ క్రీడ విశ్వ క్రీడని.. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని ఈ క్రీడలో పాల్గొనడానికి ఆసక్తి చూపుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.. స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతనమైన క్రీడా అని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి మరియు క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఎస్.జి.యఫ్ అండర్ 14 ఫుట్బాల్ ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన యన్. నిశితల్, 8తరగతి, డి. సహస్రరెడ్డి, 9వ తరగతి, యం.డి ముక్రామ్, 8వ తరగతి, హేమంత్, 9 వ తరగతి లు అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా త్వరలో మహబూబ్ నగర్ లో నిర్వహించబోయే ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయం అని చెప్పారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చాటి ఘనవిజయాల వైపు ప్రయాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పైసా ఖర్చు లేకుండా ఉచిత ఇసుకను సప్లై చేయాలే...

- పేదోళ్ల కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే నిర్ణయం చాలా గొప్పది
- తాత ముత్తాతల ఆస్తి పోతుంటే ఏం చేస్తున్నడు మంత్రి
- ప్రతిపక్షంలో మాట్లాడిన మాటలు గుర్తుకు లేవా
- స్థానిక అవసరాలకు ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మంథని నియోజకవర్గంలో పైసా ఖర్చు లేకుండా పేద వర్గాలకు ఉచిత ఇసుకను సప్లై చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు, గురువారం జిల్లా కలెక్టర్‌కు సాండ్ టాక్సీ లేకుండా ఉచిత ఇసుక పాలసీని అమలుచేయాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే పేద వర్గాల కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారని, పేదలు ఇండ్లు కట్టుకోవడానికి ఉచితంగా ఇసుకను అందించేలా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేకు ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారని, మంథని ఎమ్మెల్యేకు ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారని, అయితే పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఉన్న ఆలోచన, ఆరాటం మంథని ఎమ్మెల్యేకు ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆనాడు తాత ముత్తాతల ఆస్తి అయిన ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నారని మాట్లాడిన ఎమ్మెల్యే ఈనాడు ఇసుక లారీలకు లారీలు తరలిపోతున్నా ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు.ప్రతిపక్ష హెూదాలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు అధికారపక్షంలోకి వచ్చాక మర్చిపోయారా అని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు దోచుకుపోతున్నారని గగ్గోలు పెట్టిన మంత్రి ఈనాడు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. పెద్దపల్లిలో స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను ఇస్తుంటే పక్కనే ఉన్న మంథనిలో సాండ్ టాక్స్ ఎందుకు అమలు చేస్తున్నారని, అంటే ఎమ్మెల్యే స్థాయి వాళ్లు మాత్రమే ప్రజల గురించి ఆలోచన చేస్తారని, ఎమ్మెల్యేకంటే పైస్థాయిలో ఉన్నవాళ్లకు ప్రజల గురించి అవసరం లేదా అని ఆయన అన్నారు.ఎమ్మెల్యే, ఆయన కుటుంబం స్థానికంగా ఉంటే పేద వర్గాల స్థానిక అవసరాల గురించి తెలిసేదని, కానీ మంథని ఎమ్మెల్యే కుటుంబం ఇక్కడ ఉండరని, ఈ ప్రాంత ప్రజలపై వాళ్లకు ప్రేమ లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరిచి పేద వర్గాల గురించి ఆలోచన చేయాలని, స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను అందించేలా చర్యలు తీసుకోవాలని, సాండ్ టాక్స్‌ను రద్దు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంకేషీ రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధరవైన కుమార్ యాదవ్, మేడగొని రాజయ్య, కాపరబోయిన భాస్కర్, అల్లం తిరుపతి, గాజుల ప్రసాద్, మైదం కుమార్, కొమ్ము నాగన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మా గోడు పట్టించుకునే నాధుడే లేడా : డంపింగ్ యార్డ్ బాధితులు



**జమ్మికుంట అక్టోబర్ 24 (ది క్రైమ్ న్యూస్) :** నిరుపేదలకు నివేషణ స్థలాలు అందించే లక్ష్యంతో 2006లో సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ సర్వే నంబర్ 275, 276, 278 నెంబర్లలో నివేశన స్థలాలు కేటాయించారు. అదే భూమిని తిరిగి మున్సిపల్ శాఖ డంపింగ్ యార్డ్ కు కేటాయించారు. విషయం తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటూ ఆరు నెలల నుంచి ప్రభుత్వ కార్యాలయాలు చెట్టు తిరుగుతూ తమ గోడును వెల్లపుచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షాన నిలుస్తుంది అని మేము ఆశించాము కానీ మా నోటికాడి కూడును లాక్కొని ప్రయత్నం చేస్తున్నారు అని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ తొలగించాలని మున్సిపల్ కమిషనర్ తో తీసుకెళ్లగా, మాకు ప్రభుత్వం కేటాయించింది మేము డంపింగ్ యాడికి వాడుకుంటామని స్పష్టం చేసినట్టు వారు తెలిపారు. పలువురు బాధిత మహిళలు మాట్లాడుతూ నిరుపేద మహిళలమైన మేము అప్పు సప్పు చేసుకొని ఇలాంటి నిర్మాణం చేపట్టామని మా ఇండ్ల ముందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వ అధికారులు నివసించే స్థలంలో ఇలాగే చర్చ తీసుకోవచ్చు వేస్తే వారు భరిస్తారా అని ప్రశ్నించారు. అనంతరం మరో బాధితుడు నాగిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాకు కేటాయించిన స్థలంలో 18 ఏళ్లుగా కనీస మాలిక వసతులు కల్పించకుండా మేము లక్షలాది రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకుంటే మా స్థలాన్ని పందుల షెడ్డు కు కేటాయించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. నిరుపేదలు పందుల కన్నా అధ్వానమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బాధితుడు కడారి రాజు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీసీ ఫ్లాట్ల విషయంలో తక్షణ న్యాయం చేయకుంటే పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, కడారి రాజు, ఎర్రోజు సరిత, మెరుగు కృష్ణవేణి, గూడెపు రామ, కమల, రాజ్యలక్ష్మి స్వరూప లతోపాటు సుమారు వందమంది బాధితులు పాల్గొన్నారు.



# విద్యార్థిని చికిత్స కోసం 2.5 లక్షలు మంజూరు..

## నిరుపేద ప్రాణం నిలబెట్టిన సామాజికవేత్త సబ్బని వెంకట్

**హుజురాబాద్ అక్టోబర్ 24 (ది క్రైమ్ న్యూస్)** ప్రముఖ సామాజికవేత్త, జెన్ ప్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఏ మానస అనారోగ్యంతో బాధపడుతుండగా విషయాన్ని తెలుసుకున్న సబ్బని వెంకట్.. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆమె చికిత్స నిమిత్తం రూ. 2.50 లక్షలు మంజూరు చేయించారు. మానస తండ్రి గతంలోనే మృతి చెందారు. అత్యంత నిరుపేద అయిన మానస బాసర ట్రిపుల్ ఐటీ లో నాలుగో సంవత్సరం చదువుతోంది. గత కొద్ది కాలంగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతోంది. దిక్కుతోచని స్థితిలో ఉన్న మానస కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంకట్.. వెంటనే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎల్ఓసి మంజూరు అయ్యేందుకు కృషి చేశారు. ప్రస్తుతం మానస హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతోంది. మానస చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు చేయించి, తన అనుచరుల ద్వారా మానసకు అందించారు. సబ్బని వెంకట్ ను పలువురు అభినందిస్తున్నారు. అలాగే మానస అనారోగ్యం నుండి త్వరలోనే కోరుకోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.



## లారీ ఓనర్స్ అసోసియేషన్

### అధ్యక్ష కార్యదర్శులుగా అబ్దుల్ భారీ సోమిశెట్టి తిరుపతి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** పెద్దపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ భారీ, ప్రధాన కార్యదర్శిగా సోమిశెట్టి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా బి. అజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎండి జహంగీర్, కోశాధికారిగా ఎండి అఫ్జల్ ఎన్నికయ్యారు. ఈనెల 18 నుండి 20 వరకూ నిర్వహించిన నామినేషన్ ప్రక్రియలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పదవికి ఒకరు చొప్పున బరిలో నిలవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన వారిని అసోసియేషన్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భారీ, తిరుపతి మాట్లాడుతూ లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

### జమ్మికుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





**జమ్మికుంట అక్టోబర్ 24 (ది క్రైమ్ న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా పట్టణ సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరానికి పోలీస్ శాఖ, జర్నలిస్టులు, స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉదయం ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరాన్ని పట్టణ సీఐ వరగంటి రవి ప్రారంభించారు. అనంతరం ఆయన వారి సిబ్బందితో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, శాంతి పరిరక్షణలో భాగంగా నిరంతరం పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణ చేస్తుంటారని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు ఎంతోమంది ఉన్నారని గుర్తు చేశారు. వారి సేవలను పోలీసుశాఖ, ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహాపాదయాత్ర పూసల ఆవిష్కరణ..



**హుజురాబాద్ అక్టోబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దమాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఇందులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, వెన్న రాజులు మాట్లాడుతూ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం 6-1 మెజారిటీతో ఎస్సీ ,ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన గైడ్ లైన్స్ అంబేద్కర్ ఆశయాలపై ఒక గొడ్డలిపెట్టుగా మారిందని అన్నారు .దళితులను రాజ్యాధికారానికి దూరం చేయాలన్న కుట్రతో ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపి రాజకీయ పార్టీలను ,ప్రభుత్వాలను ఒక వర్గం వారు పనిగట్టుకుని దళిత సమాజాన్ని తప్పుతో పట్టిస్తూ పబ్బం గ దుపుకుంటు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని అన్నారు. వర్గీకరణ వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ "మాలల మహాపాదయాత్ర "కొనసాగుతుంది .ఈపాదయాత్ర25అక్టోబర్ 2024రోజున భద్రాచలం లో ప్రారంభమై హైదరాబాదులో నవంబర్ 1న బారీ భహిరంగ సభ తో ముగుస్తుంది. ఈ పాదయాత్ర ఒక 1000 కిలోమీటర్లు,16 జిల్లాలు,36నియోజక వర్గాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే మొదలగు నాయకుల స్ఫూర్తితో కొనసాగుతుంది. ఇట్టి పాదయాత్ర హుజురాబాద్ కు తేదీ 09.11.2024 వ రోజున చేరుకుంటుందని, ఈ పాదయాత్రలో మాల ,మాల ఉపకులాల ప్రజలు, విద్యార్థులు ,మహిళలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు సొల్లు బాబు, తోగరు స్వామి ,పసుల స్వామి కోడం నర్సింగం, కర్రె తిరుపతి, జూపాక నరసింహం, బందెల హరీష్, సొల్లు దశరథం, జూపాక శ్రీనివాస్, పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు రూములు,లాకర్లు ఏర్పాటు చేయాలి

### కార్మికుల సౌకర్యాలు మెరుగుపరచాలని హెచ్ ఎం ఎస్ నాయకుల డిమాండ్



**రామగిరి (ది క్రైమ్ న్యూస్):** ఆసియా లోనే అతిపెద్ద లాంగ్వాజ్ ప్రాజెక్ట్ అయిన ఏ ఎల్ పి లో కార్మికులకు కనీస సదుపాయాలు కూడా యాజమాన్యం అందించలేకపోతుందని ఎస్ఎంఎస్ ఏ.ఎల్.పి బ్రాంచ్ నాయకులు ఆరోపించారు. ఏ ఎల్ పి లో నూతనంగా పాత కార్మికులు సుమారుగా 1860 ఉన్నారు. వారికి అందుబాటులో ఉండవలసిన సదుపాయాల లో లాకర్లు అందుబాటులో లేవు.ఏ.ఎల్.పి లో 1860 మందికి 1100 లాకర్లు అందుబాటులో ఉన్నాయి ఇందులో మినిమం 30 శాతం లాకర్లు కాంట్రాక్ట్ కార్మికులు ఉపయోగిస్తున్నారు. సింగరేణి కార్మికులకు లాకర్లు అందుబాటులో లేక చెట్ల కింద, బైక్ షెడ్లలో కార్ల దగ్గర బట్టలు మార్చుకొని ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికుల వస్తువులు భద్రపరచుకోవడానికి రూములు లాకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనిని హెచ్ఎంఎస్ యూనియన్ ఏ ఎల్ పి బ్రాంచ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది వెంటనే అధికారులు స్పందించి కొత్త లాకర్లు చేపించాలని హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

## ఢిల్లీ యునివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా సంతాప సభ




**ది క్రైమ్ న్యూస్ అక్టోబర్ 24 భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సంతాప సభకు తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ సమ్మయ్యఅధ్యక్షత వహించగా, మఖ్య అతిథిగా వచ్చినమానవ హక్కుల వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి బాదావత్ రాజు మాట్లాడుతూ ప్రజల హక్కులను ప్రజా సంఘాలకోసం పోరాడే ఉద్యమ కారులను, భావ ప్రకటన స్వేచ్ఛను, పూర్తిగా అణిచివేయాలనే కుట్ర తోనే హక్కుల సంఘాల నాయకులను కేంద్ర ప్రభుత్వం ఉపా కేసులు నమోదు చేసి ఏండ్ల తరబడి జైలులో ఉంచి చిత్రహింసలకు గురి చేసి చంపాలనే కుట్రలో భాగంగానే సాయిబాబా గారి మరణం అని అన్నారు.తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూసాయిబాబా గొప్ప విప్లవ కారుడు,తను నమ్మిన సిద్ధాంతానికి జీవితమే దారబోయడం జరిగిందని అన్నారు.ఆయన మరణించలేదని రాజ్యహింసలో హత్యకు గురయ్యాడని,ఆయన నుండి నేర్చుకోవలసిన అంశాలు ఎన్నో ఉన్నాయన్నారు. రాజకీయాల పరాకాష్టకు చేరుకొని ఏ వ్యక్తి ఏ పార్టీలో ఉన్నాడో అర్థం కాని ప్రస్తుత పరిస్థితుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన సాయిబాబా అంకిత భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా నాయకులు చిలువేరు అశోక్, ఎస్ వీరన్న, టిపిటిఎఫ్, జిల్లా అధ్యక్షుడు సేవానాయక్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు రత్నం కిరణ్, సిపియుఎస్ఐ జిల్లా నాయకులు వి లక్ష్మణ్, దారకొండ శంకర్, మండల యుగేటదర్, పీక కిరణ్, యు వై ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి అక్కల బాపు యాదవ్,తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకురాలు పార్వతి, యాస నర్సయ్య, చందా లక్ష్మి నారాయణ, బద్రయ్య, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో సురేష్



**ముత్తారం.అక్టోబర్.24.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం హరిపురంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో అనంతరం మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరుగుతున్నాయని అన్నారు.అంతేకాకుండా సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేపిస్తున్నామని తెలిపారు.అనంతరం జిల్లాలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిసున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

## మంథని పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా గురువారం మంథని పోలీస్ స్టేషన్ యందు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏసీపి మడత రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంథని సీఐ రాజుగౌడ్, ఎస్సై డేగ రమేష్, విద్యార్థులకు అవగాహన కల్పించారు.303 తుపాకి నుండి ఎల్ ఏం జి, ఏకే 47, గన్ వరకు ఎలా ఉపయో గించాలో విద్యార్థులకు వివరించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవాలు ఈ నెల 21నుండి నిర్వహిస్తున్న నేపథ్యంలోనే ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ డేగ రమేష్, తోపాటు పోలీసు సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యధికారిని సన్మానించిన కరస్పాండెంట్లు.



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల విద్యాధికారి విజయ్ కుమార్ గౌడ్ ను ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు గురువారం మండల కేంద్రంలో సన్మానించారు.కమాన్ పూర్ మండల విద్యాధికారిని కలిసిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ కమాన్ పూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించినటువంటి విజయ్ కుమార్ గౌడ్ ను ఆపిల్ కిడ్స్ పాఠశా కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి, కంఫర్ట్ గ్రామర్ స్కూల్ రెస్పాండెంట్ వినయ్ కుమార్, సాయి చైతన్య విద్యానికేత కరస్పాండెంట్ చదువు నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

## ఝాన్సీ రెడ్డి ని పరామర్శించిన జర్నలిస్టులు

**తొర్రూర్, ది క్రైమ్ న్యూస్:** ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయపడి ట్రీట్మెంట్ చేయించుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని గురువారం, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, సహచర జర్నలిస్టులు, వేల్పుల మహేష్ వీరాంజనేయులు పల్లె దేవేందర్ వేల్పుగొండ రమేష్, హైదరాబాదులోని ఆమె స్వగృహంలో కలిసి, ఝాన్సీ రెడ్డిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా, సంఘటన జరిగిన విధానాన్ని ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, నెల రోజుల తర్వాత తిరిగి మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తానని, అప్పటివరకు ఎవరు అధైర్యపడవలసిన పని లేదన్నారు. డాక్టర్ల సలహా మేరకే తను హైదరాబాదులో, ఆమె నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నానని, తెలిపారు. ఎన్ని బాధలు ఎన్ని కష్టాలు వచ్చినా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తప్పకుండా తీర్చుకుంటానని ఆ దేవుడు ఆశీస్సులతో త్వరలోనే నియోజకవర్గానికి వస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

### రైన్లాండ్, తెలంగాణా రాష్ట్రాలు ఇకపై 'సిస్టర్ స్టేట్'

# సహకార సంబంధాలు కలిగి ఉండాలి

- లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణా ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోంది

- పెట్టుబడులు పెట్టేందుకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి - తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్లాండ్ కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృదం ఆ రాష్ట్ర ఆర్థిక, రవాణా, వ్యవసాయ, వినికల్చర్ మంత్రి డానియేలా ష్మిట్ ఆధ్వర్యంలో గురువారం నాడు సచివాలయం లో శ్రీధర్ బాబుతో బేటీ అయింది. ఈ సమావేశంలో చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కూష్లెర్, హైదరాబాద్ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసాయనాలు, ఫార్మా ఉత్పత్తి, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు అవడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చ జరిగింది. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణా అగ్రగామిగా ఉందని శ్రీధర్ బాబు ప్రతినిధి బృందానికి తెలిపారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక తయారీ, పరిశోధనలను ప్రోత్సహించే ప్రపంచ స్థాయి వ్యవస్థను నిర్మించడంపై రాష్ట్రం దృష్టి పెట్టిందని ఆయన వెల్లడించారు.రెండు ప్రాంతాల మధ్య సారూప్యతలను గుర్తించడం ద్వారా, పరస్పర ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తే బాగుంటుందని శ్రీధర్ బాబు సూచించారు.లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణా ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందని ఆయన చెప్పారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో జరిగే బయో ఏషియా-2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు కోరారు. రైన్లాండ్, తెలంగాణా రాష్ట్రాలు ఇకపై 'సిస్టర్ స్టేట్' సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్లాండ్ ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని ష్మిట్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ విభాగం సిఇఓ శక్తి నాగప్పన్ లు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

- అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో విధులు నిర్వహించాలి

- శిక్షణను సద్వినియోగం చేసుకోండి : ఎ.పి.ఎ, జి.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణిలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగినది. అందులో 31 మంది అభ్యర్థులకు సింగరేణి సంస్థ లో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో డిస్మిస్ అయి, తిరిగి బదిలీ వర్కర్లుగా నియమితులైన 11 మందికి స్థానిక ఎం.వి.టి.సి.లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, అట్టి అభ్యర్థులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగంలో చేరిన తరువాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో విధులు నిర్వహించాలని, ఎం.వి.టీ.సి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధులలో చేరాలని అన్నారు.సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున, దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంసభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బి.సత్యనారాయణ, ఎం.వి.టి.సి. మేనేజర్ మల్లన్న, డి.ఎస్.ఇ. శ్రీనివాస్, బోధకుడు వీరన్న పాల్గొన్నారు,

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన

# మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతనంగా నియమితులైన హనుమాండ్ల తిరుపతి రెడ్డి మరియు డైరెక్టర్లుగా కందాడి అచ్చి రెడ్డి, కంచర్ల వెంకట చారి, రేణుకుంట్ల విశ్వప్రసాద్, సామ రామ్మూర్తిలు గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్ లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శాలువాలతో సత్కరించారు. తమపై నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తెచ్చేలా పని చేస్తామని, ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారం, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తామని చెప్పారు.



## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో డీఈలు, ఏఈలు, రెవిన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీక్షాలో అధికారులతో నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై లిఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చర్చ జరిపారు. ముఖ్యంగా తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలలో నూతన గ్రామపంచాయితీ భవనాల స్థల కేటాయింపు గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు పలు అభివృద్ధికి సంబంధించి అధికారులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నదని, అందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదతరులు పాల్గొన్నారు



## ప్రతీ ఒక్కరూ లేఅవుట్ నిబంధనలు పాటించాలి

### అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో





**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** ప్రతి ఒక్కరు లేఔట్ నిబంధనలు పాటించాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. గురువారం కంటే పాలెం రోడ్డు లోని బృందావన ఎస్టేట్ వెంచర్ను మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేఔట్ నిబంధనలు పాటించాలని ఎవరైతే లేఔట్ కు విరుద్ధంగా నిర్మాణాలు చేపడతారో మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ ఎఫ్ టి ఎల్ నుండి 100 మీటర్లు బఫర్ జోన్ నుండి 100 మీటర్ల వరకు ఎటువంటి ఇంటి నిర్మాణాలు వాణిజ్య నిర్మాణాలు చేపట్టకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ లేఔట్ అనుమతి తీసుకున్న తర్వాతనే నిర్మాణం చేపట్టాలన్నారు దానిలో గ్రీన్ ల్యాండ్ మున్సిపాలిటీ కార్యాలయానికి అప్పుజెప్పాలన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో లేఅవుట్కు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారన్నారు. ఎల్ఆర్ఎస్ కూ అప్లై చేసిన వారందరూ మున్సిపల్ కార్యాలయంలో దాన్ని అప్రూవ్ చేసుకోవాలని అన్నారు. అంతకుముందు రెండోవాడు లైబ్రరీ నందు ఆకస్మిక తనిఖీ చేశారు అందులో స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు ఈ కార్యక్రమంలో టిపి టీవీఎస్ రమేష్. హెల్త్ అసిస్టెంట్ రాజు. సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారులి

## స్వర్ణామృత ప్రాశన ఆయుర్వేద మందు పంపిణీ



**తొర్రూర్ , అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):** శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం వికాస తరంగిణి తొర్రూర్ శాఖ నిర్వహణలో గురువారం సాయంత్రం స్వర్ణామృత ప్రాశన ఆయుర్వేద మందు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వికాస తరంగిణి తొర్రూర్ అధ్యక్షురాలు కుందూరు గీతా రెడ్డి మాట్లాడుతూ ఈ ఆయుర్వేద మందు త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళా శాసనములతో స్వామి పర్యవేక్షణలో తయారు చేయబడినదన్నారు. చిన్న పిల్లల నుండి 16 సం. ల లోపు ఆయుర్వేద మందు వేయించడం వలన పిల్లల జ్ఞాపక శక్తి పెరుగుతుందని ఆరోగ్యావంతులుగా ఉంటారని, రోగ నిరోధక శక్తిని పెంపోందిస్తుందన్నారు, ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో సాయంత్రం 5గం. ల నుండి 7గం ల వరకు పంపిణీ చేస్తామని, తమ పిల్లలకు 12 నెలలు వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో వికాస తరంగిణి భాద్యులు నాళ్ల కృష్ణ మూర్తి, పి ఆర్ వో ఇమ్మడి రాంబాబు, చలువాది సత్యనారాయణ ప్రతాపని వెంకటేశ్వర్లు, కోనే ప్రభాకర్, విజయలక్ష్మి, రేణుక, వి. శైలజ తదితరులు పాల్గొన్నారు. 80మంది పిల్లలకు స్వర్ణామృత ప్రాశన "వేశామని చెప్పారు.

### పెండింగ్ బిల్లులు, డి ఏలు

## వెంటనే చెల్లించాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి




**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యా యులకు పెండింగ్లో ఉన్న డీఏలను ,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐదు విడుతల డి.ఏ లను వెంటనే చెల్లించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన జి.పి.ఎఫ్. టి.జి.ఎల్.ఐ, మెడికల్ రీయింబర్స్మెంటు, సరండర్ లీవ్, సప్లిమెంటరీ బిల్లులో చేసిన శాలరీలు వంటి బిల్లులు నెలల తరబడి ఈ-కుబేర్ల లో పెండింగ్ లో ఉన్నవాటిని వెంటనే చెల్లించాలని, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు 'మినిమమ్ బేసిక్' వర్తింపజేయాలని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రతి సంవత్సరము 10 శాతం చొప్పున పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య,మండల బాధ్యులు యాకయ్య,చైతన్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విష జ్వరంతో మహిళ మృతి వంగపల్లిలో విషాద ఛాయలు

### దహన సంస్కారం నిమిత్తం 5000 రూపాయలు అందజేత వోడితల ప్రణవ్

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని గురువారం రోజున వంగపల్లిలో విష జ్వరంతో మహిళ మృతితో విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే విష జ్వరంతో బాధపడుతున్న తన భార్యను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువెళ్లి తిరిగి ఆర్టీసీ బస్సులో తీసుకు వస్తుండగా బస్సులోనే ప్రాణాలు వదిలిన విషాద ఘటన కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో బుధవారం నాడు చోటుచేసుకుంది. వంగపెల్లి గ్రామానికి చెందిన అంకిళ్ళ కవిత(36) మహిళ నాలుగు రోజులుగా విష జ్వరంతో బాధపడుతుండగా... చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లి తిరిగి వస్తుండగా, ఆర్టీసీ బస్సులో వస్తున్న క్రమంలో వంగపల్లి గ్రామానికి రాగానే భార్యను లేపడంతో ఎంతకీ లేవకపోవడంతో మృతి చెందినట్లు నిర్ధారించుకొని భర్త కన్నీటి పర్యంతమయ్యాడు. దళితులైనప్పటికీ దళిత బంధు రాలేదని కనీసం నిలువ నీడ లేక పూట గడవని దయనీయ స్థితిలో కుటుంబం ఉందని, మృతురాలికి భర్తతో పాటు ఒక కూతురు,ఇద్దరు కుమారులు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ వంగపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అంకిల్ల కవిత అకాస్మిక మరణం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపి మృతురాలి దహన సంస్కారాలు నిమిత్తం ఐదు వేల రూపాయలు వంగపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేత వారి యొక్క కుటుంబానికి అందజేశారు.



## డిపో మేనేజర్ కు వినతి పత్రం



**ముత్తారం.అక్టోబర్.24.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండలం దర్యాపూర్ ఆదర్శ పాఠశాలకు వచ్చే బస్సుల్లో విద్యార్థులతో పాటు ప్యాసింజర్లు పరిమితికి మించి ప్రయాణం చేయడం ద్వారా ఉదయం,సాయంత్రం విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడు ఉన్న బస్సులతో పాటు అదనంగా మరొక బస్సును నియమించి విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ గురువారం మంథని డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,స్వప్న పాల్గొన్నారు.

### మిల్లర్లు, దళారుల మోసాలను అరికట్టేందుకే

## కొనుగోలు కేంద్రాలు: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):**కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, మానకొండూర్ , కెల్లెడు, రంగపేట, వెల్ది, పోచంపల్లి, మద్దికుంట, పచ్చునూర్, ఊటూర్, వేగురుపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లడుతూ.... గ్రామాల్లో మిల్లర్లు, దళారులు కల్లాల వద్దకే వెళ్లి ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే డబ్బులు చెల్లించకుండా రైతులను మోసం చేసేవారని ,మిల్లర్లు, దళారుల మోసాలను కట్టడి చేయడానికే కాకుండా రైతులకు ధాన్యం అమ్మకల్లో ఇబ్బందులను తొలగించేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని ఎమ్మెల్యే రైతులకు వివరించారు. వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేయడంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని ఐకేపీ, సింగిల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. స్వగ్రామం పచ్చునూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు బతుకమ్మలతో స్వాగతించారు.కార్యక్రమాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.తిరుపతిరెడ్డి, పంజాల శ్రీనివాస్, వాల అంజుత్ రావు, సుధగోని తిరుపతి,కనకం అశోక్, మహేందర్, ప్రభాకర్, గారూ మానకొండూర్ సింగిల్ విండో డైరెక్టర్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి

**ముత్తారం.అక్టోబర్.24.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రత్న సంపత్ (46) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. సంవత్సర కాలంలో తల్లి,తండ్రి మరణించడంతో మన స్థాపానికి గురైన సంపత్ ఆరోగ్యం క్షీణించింది.ఆరోగ్యం మరింత క్షీణించడంతో మొదట కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా అక్కడ వైద్యులు హైదరాబాద్ లోని నిమ్స్ కు రిఫర్ చేశారు.నిమ్స్ లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతునికి భార్య కవిత,కుమార్తె,కుమారుడు ఉన్నారు.



## ఇందిరమ్మ గృహాలు ఇప్పించండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని వీరభద్రీయ కుల బాంధవులకు అందరికీ ఇందిరమ్మ గృహాలు, ఇతరత్రా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పెద్దపల్లి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా గుండారం ధర్మారం పెద్దపల్లి జిల్లాలోని వీరభద్రియ కులస్తులకు కుల గణన బిసి లోన్లు అలాగే తమ పిల్లల చదువుల గురించి ఇందిరమ్మ గృహాల గురించి తమ కులాన్ని పరిగణలోకి తీసుకొని అందజేయాలని వారు ఆ అవినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే పథకాలు వచ్చేలా చూసానని అలాగే ఈ నవంబర్ ఒకటో తేదీన కరీం నగర్ లో బీసీ కమిషనర్ రావడం జరుగుతుందని మీరంతా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వీరభద్రయ్య, జిల్లా నాయకులు మల్యాల వీరయ్య, కదారి మల్లేష్, కడారి రవి, బాణాల వేణు, దివిటి తిరుపతి, శ్రీనివాస్, మల్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి యజమాన్యం

## కాంట్రాక్ట్ కార్మికులని రోడ్డున పడేసిన దుస్థితి

### ఐఎన్టీయూసీ కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్

### ఆర్.జి-త్రీ వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) :** సింగరేణి ఆర్.జి-త్రీ ఏరియాలోని ఏ ఎల్ పి గనిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలను సింగరేణి యజమాన్యం రోడ్డున పడేసిందని ఐఎన్టీయూసీ కోల్ మైన్స్ కాంటాక్ట్ వర్కర్ యూనియన్ ఆర్.జి-త్రీ వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్ రామగిరి మండలం సెంటనరీ కాలనీ ఐఎన్టీయూసీ(శ్రీపాద) భవన్ లో అన్నారు. వారు మాట్లాడుతూ సింగరేణి లో జేఎంఎస్, జెఈఎంసిఓ, వెంకటసాయి సర్ఫేస్ బెల్ట్ క్లీనింగ్ కంపెనీలలో పని చేసేటటువంటి కార్మికులు టెండర్ ప్రపోజల్లో ఉన్నదాంట్లో 50% పనుల్లోకి రావాలని మిగతా వారిని ఇప్పుడు అవసరం లేదని సింగరేణి యజమాన్యం కార్మికులని రోడ్డున పడేసిన దుస్థితి. సింగరేణి గత కొన్ని సంవత్సరాల నుండి కార్మికులు టెండర్ ప్రపోజల్లో ఉన్నదానికంటే తక్కువ వచ్చినప్పుడు ఒక్కొక్క కార్మికుడు పైన పెనాల్టీ వేయడం జరిగిందని ఈరోజు టెండర్ ప్రపోజ్ ప్రకారం కంటే తక్కువ మందిని తీసుకుంటుందని మిగతా కార్మికులకి సింగరేణి మాస్టర్ కట్టించి కార్మికులకి న్యాయం చేయాలి.సింగరేణి నమ్ముకొని ఉన్న చుట్టుపక్కల భూ నిరసితులైనటువంటి కార్మికులకు ఈరోజు సింగరేణి ఒక ఉపాధి ఇచ్చిందని ఉద్దేశంతో ఆశలు పెట్టుకుని ఉన్న కార్మికులు బయట సింగరేణి నమ్ముకొని అప్పులు తెచ్చుకొని పిల్లల పెళ్లిలకే కావచ్చు పిల్లల చదువులకే కావచ్చు ఎన్నో రకాలుగా సింగరేణి ఒక అండ ఉంది పని చేసుకుని తీర్చుతాం అన్న ఉద్దేశంతో కార్మికులు సింగరేణి నమ్ముకుని ఈ యొక్క పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. సింగరేణి మాకు అండగా ఉంది ఉపాధి ఉంది అనే దీమతో ఈఎంఐలు కూడా పెట్టుకొని ఉన్నారని సింగరేణి నమ్ముకున్న ఈ కార్మికులను రోడ్డున పడేసిన కార్మిక కుటుంబాలని సింగరేణి యజమాన్యం కాపాడాలని ఐఎన్టీయూసీ కోల్ మైన్స్ కాంటాక్ట్ వర్కర్ యూనియన్ ఆర్.జి-త్రీ వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ బ్రాండ్ సెక్రెటరీ మల్లూరి మల్లా రెడ్డి, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ పాంచాల కృష్ణమూర్తి, ధర్మల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు అవగాహన



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):**కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గురువారం పోలీస్ స్టేషన్ అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో అందే సేవల గురించి కొట్టే ఎస్సై ప్రసాద్ వివరించారు. అలాగే కేసుల పైన వివరించారు. ఎవరైనా వేధిస్తే నేరుగా పోలీస్ స్టేషన్కు ఫోన్ చేయాలని అలాగే మహిళలను వేధిస్తే షీ టీం నెంబర్ కు ఫోన్ చేయాలని ఎస్ఐ కోరారు. పోలీస్ స్టేషన్లో పనితీరుపై పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పి సి సరిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

### రైతు ప్రయోజనాలే సర్కార్ ప్రాధాన్యత - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ అక్టోబర్ 24 (క్రైమ్ న్యూస్ )** రైతులకు అండగా ఉంటూ వారికి అన్ని విధాలుగా ప్రయోజనాలు చేకూర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రాధాన్యతలని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని గొల్లపల్లి, నేదునూరు, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూరు, రాంహనుమాన్ నగర్, జూగుండ్ల గ్రామాలలో గురువారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తూ ఇందుకోసం ఆర్థిక భారం ఎంతైనా సరే అని సర్కార్ ధాన్యం సేకరిస్తోంద న్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేస్తున్నదన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే వేగవంతం వేగవంతం చేసిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గంలో వరి కొనుగోళ్లు చురుగ్గా సాగుతున్నాయని ఆయన చెప్పారు.ఐకేపీ, సింగిల్ విండోల ద్వారా వరి ధాన్యం కొను గోళ్లు సాగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పింగళి కృష్ణారెడ్డి, రెడ్డి గాని రాజు, గంగుల లక్ష్మారెడ్డి, ఉప్పులేటి సతీష్, వడ్లకొండ తిరుపతి, బండి తిరుపతి, తిమ్మాపూర్ తహాశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్ఐ రజని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే శాఖ షాకింగ్ నిర్ణయం..

## రూ. 30వేల కోట్ల వందేభారత్ రైళ్ల టెండర్ రద్దు..



దేశంలో ప్రముఖ రవాణా సాధనమైన రైల్వే ను మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దానిలో భాగంగా నూతనంగా వందేభారత్ రైళ్లను నడుపుతోంది. వీటిని మరింత గా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది. దీనిలో భాగంగా వంద వందే భారత్ రైళ్ల తయారీకి ఆల్‌స్టోమ్ ఇండియా కంపెనీతో గతంలో ఒప్పదం కుదుర్చుకుంది. కానీ ఈ 30 వేల కోట్ల టెండర్ ను ఇటీవల భారతీయ రైల్వే రద్దు చేసుకుంది. ఈ నిర్ణయం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్.. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్ గా నిలిచింది. ఈ కంపెనీ ఒక్కో రైలు తయారీకి రూ.150.9 కోట్ల బిడ్ వేసింది. అయితే ఈ ధర ఎక్కువగా ఉందని రూ.140 కోట్లకు తగ్గించుకోవాలని రైల్వే కోరింది. కానీ రూ.145 కోట్లకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఆ కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ధర ఎక్కువగా ఉండడంతో రైల్వే ఈ రూ. 30 వేల కోట్ల టెండర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. వంద వందే భారత్ అల్యూమినియం బాడీ రైళ్ల తయారీతో పాటు నిర్వహణ కోసం ఈ టెండర్ ను వేశారు. రద్దు విషయం నిజమే.. భారతీయ రైల్వే టెండర్ ను రద్దు చేసుకున్న విషయాన్ని ఆల్‌స్టోమ్ ఎండీ ఒలివియర్ లోయిసన్ ధ్రువీకరించారు. ఆర్డర్‌ను రద్దు చేసినప్పటికీ భవిష్యత్తులో అవసరమైతే మద్దతు ఇవ్వడానికి తమ కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఒక్కో రైలుకు ఈ కంపెనీ వేసిన రూ.150.9 కోట్ల ధర ఎక్కువగా ఉందని రైల్వే టెండర్ ప్యానెల్ గుర్తించింది. దాన్ని రూ. 140 కోట్లకు పరిమితం చేయాలని కోరింది. అయితే ఒక్కో రైలు సెట్‌కు రూ.145 కోట్లతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఆల్ స్టోమ్ భావించింది. రైల్వే తెరిచిన రూ. 30వేల కోట్ల టెండర్‌కు వీరిదే అత్యల్ప బిడ్. మరో బిడ్ అయిన స్విస్ తయారీదారు స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ. 170 కోట్ల బిడ్ వేసింది. గతంలో ఇలా.. గతంలో 200 వందే భారత్ స్లీపర్ ట్రైన్ సెట్‌ల తయారీకి ఒక రేక్‌కు రూ. 120 చొప్పున గతంలో కాంట్రాక్ట్ మంజూరు చేసినట్లు రైల్వే అధికారి తెలిపారు. ప్రస్తుతం ఉన్న బిడ్ లో ఈ ధర ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి టెండర్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీని కోసం కొన్ని నిబంధనలను సవరించనున్నారు. గతంలో మాదిరిగా కేవలం రెండు కంపెనీలే కాకుండా ఈసారి ఎక్కువ కంపెనీలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటారని సమాచారం. అర్హతలు.. టెండర్ కు వచ్చే కంపెనీలకు కొన్ని అర్హతలు ఉండాలి. అవి ఏడాదికి కనీసం ఐదు రైలుసెట్లను తయారు చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి. ఇందుకోసం వాటికి పరిశోధన మరియు అభివృద్ధి సౌకర్యం అవసరం. రైల్వే క్లాంట్రాక్ట్ ప్రకారం.. ఏడు సంవత్సరాలలోపు వంద రైలు సెట్టు డెలివరీ చేయాలి. గెలిచిన బిడ్డర్ డెలివరీ తర్వాత రూ.13 వేల కోట్లు అందుకుంటారు. ఆ తర్వాత 35 ఏళ్ల పాటు నిర్వహణ కోసం అదనపు రూ.17 వేల కోట్లు అందిస్తారు. హర్యానాలోని సోనేపట్ లో ఈ రైళ్లను తయారు చేయాలి.

# ఆ బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న వారికి షాక్!



మరింత భారం కానున్న ఈఎంఐ.. పూర్తి వివరాలు.. మన దేశంలో వివిధ రుణాలపై వడ్డీ రేట్లు పెరగనున్నాయి. బ్యాంకులు ఈ మేరకు తమ రేట్లను సవరించాయి. దేశంలోని ప్రముఖ బ్యాంకులు అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాక్, కెనరా బ్యాంక్ వంటివి ఇప్పటికే తమ బ్యాంకుల్లో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు(ఎంసీఎల్ఆర్)ను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఆగస్టు 12 నుంచి ఈ సవరించిన రేట్లు అమలులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)తో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఎంసీఎల్ఆర్ ను పెంచాయి. ఈ క్రమంలో రుణ గ్రహీతలపై భారం ఎలా ఉంటుంది? ఏ బ్యాంకు ఎంత మేర ఎంసీఎల్ఆర్‌ను పెంచింది? తెలుసుకుందాం రండి.. కారణం ఇదే.. ఆగస్టు 8న జరిగిన సమావేశంలో ఆర్‌బీఐ మానిటరీ పాలసీ నేపథ్యంలో రెపో రేటును 6.50 శాతం వద్ద కొనసాగించింది. దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. దీంతో బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) , కెనరా బ్యాంక్, యూకో బ్యాంక్లు ఎంసీఎల్ఆర్ ను పెంచుతున్నట్లు గత శుక్రవారం ప్రకటించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా.. ఆగస్టు 12 నుంచి అమలులోకి వచ్చేటటువంటి నిర్దిష్ట అవధులపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్ పెంచాలని బీఓబీ నిర్ణయించింది. ఈ పెరుగుదల తర్వాత ఎంసీఎల్ఆర్ రేటు ఆరునెలలకు 8.75 శాతం, ఒక సంవత్సరానికి 8.95 శాతం ఉంటుంది. కెనరా బ్యాంక్.. ఈ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్ఆర్ ను ఆగస్టు 12 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచాలని నిర్ణయించింది. ఈ పెరుగుదల తరువాత.. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.80, ఒక సంవత్సరానికి 9 శాతం అవుతుంది. యూకో బ్యాంక్.. దీనిలో కొత్త రేట్లు ఆగస్టు 10 నుంచి అమలులోకి వచ్చాయి. నిర్దిష్ట కాలపరిమితిపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్ ను పెంచాలని బ్యాంక్ నిర్ణయించింది. సవరించిన ఆరు నెలల, ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ వరుసగా 8.80 శాతం, 8.95 శాతంగా ఉంది. ఫ్లోటింగ్ రేట్ ఉన్న వారికి.. ఇప్పటికే రుణాలు కలిగి ఉన్న వారిపై ఈ చర్య కారణంగా ఈఎంఐ భారం పెరగనుంది. అయితే ఫిక్స్ డ్ వడ్డీ ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే ఫ్లోటింగ్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ పై లోన్ తీసుకున్న వారిపై ఈ భారం పడనుంది. ఈ బ్యాంకులు ఇప్పటికే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత నెలలోనే ఎంసీఎల్ఆర్ రేటును 5-10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనిలో ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.85 శాతం వద్ద ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.90 శాతంగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ ని ఆగస్టు 1 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచి 8.95 శాతానికి పెంచింది. ఇండియన్ బ్యాంక్ తన ఓవర్‌నైట్ తో పాటు ఒక నెల ఎంసీఎల్ఆర్ ని ఒక్కొక్కటి 5 బేసిస్ పాయింట్లు పెంచి వరుసగా 8.20 శాతం, 8.45 శాతానికి పెంచింది. ఇవి ఆగస్ట్ 3 నుంచి అమలులోకి వచ్చాయి.

## నెలకు రూ. 1లక్ష పెన్షన్ కావాలా? ఇలా చేస్తే.. సాధ్యమే..



మన దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెన్షన్ పథకాలలో నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) ఒకటి. దీనిలోని ఫీచర్లు, ప్రయోజనాలు అందరినీ ఆకర్షిస్తాయి. వాస్తవానికి ఇది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రారంభించిన పథకం. అయితే ఆ తర్వాత ఇది వేగంగా అప్ డేట్ అవుతూ విస్తరించింది. ఈ పథకాన్ని 2004లో ప్రవేశపెట్టారు. ఎస్పీఎస్ సాయిధ దళాల్లోని వారిని మినహాయించి, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత 2009 మేలో భారత పౌరులందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పథకంలో 18ఏళ్లు నిండి 70 ఏళ్ల మధ్య ఉన్న వారు ఎవరైనా పెట్టుబడులు పెట్టొచ్చు. భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకునేందుకు ఇది విలువైన ఎంపికగా పనిచేస్తుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) నియంత్రణలో ఈ ఎన్‌పీఎస్ పనిచేస్తుంది. ఇది మార్కెట్-లింక్డ్ డిఫైన్డ్ కాంట్రిబ్యూషన్ స్కీమ్. పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయాన్ని అందించే కార్పస్ ను నిర్మిస్తుంది. ఇప్పుడు ఈ పథకంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా రూ. లక్ష నెలవారీ పెన్షన్ పొందే అవకాశం కూడా ఉంది. అది సాధ్యమా అంటే.. అవుననే చెబుతున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో ఎన్‌పీఎస్ ద్వారా నెలకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే ఎంత పెట్టుబడి పెట్టాలి? ఎన్ని సంవత్సరాలు పెట్టాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. రూ. 1 లక్ష నెలవారీ పెన్షన్ రావాలంటే.. మీరు పదవీ విరమణ చేసిన తర్వాత మీ ఎన్‌పీఎస్ పెట్టుబడుల నుంచి నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందాలనుకుంటే కొన్ని అంశాలు ప్రాథమికంగా గుర్తుంచుకోవాలి. అవేంటంటే.. మీరు పెట్టుబడి ప్రారంభించే వయసు, ప్రతి ఏటా పెట్టుబడి పెంచుకుంటూ వెళ్లే ప్రణాళిక ఉండాలి. అప్పుడే మీకు అంది సాధ్యమవుతుంది. ఉదాహరణకు 35 ఏళ్ల వయస్సులో ఎన్‌పీఎస్ ప్రారంభించి, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందుతారు అనుకుందాం.. ఆ సమయానికి మీకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే.. మీ పెట్టుబడులు వార్షికంగా 10 శాతం పెంచుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడే మీ లక్ష్యాలను చేరుకోగలుగుతారు. మీరు 6 శాతం వార్షిక రాబడితో యాన్యుటీని కొనుగోలు చేయడానికి మీ మొత్తం కార్పస్లో 60 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 17,000 కంట్రీబ్యూషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో మీరు యాన్యుటీ కోసం మీ కార్పస్లో 40 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 34,000 విరాళంగా ఇవ్వాలి. ఈ రెండు రెండు సందర్భాల్లోనూ మీరు పదవీ విరమణ తర్వాత నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందుతారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వల్ల ప్రయోజనాలు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రధానమైనది పన్ను ప్రయోజనాలు. అలాగే పదవీ విరమణ కోసం క్రమపద్ధతిలో ఆదా చేసే సామర్థ్యం. క్రమశిక్షణతో కూడిన పొదుపులను ప్రోత్సహించడం ద్వారా, ఇది వ్యక్తులు ఆర్థికంగా సురక్షితమైన పదవీ విరమణ కోసం ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది.

## పదిన్నర నిమిషాల్లోనే 80శాతం చార్జింగ్.. టెస్లాను బీట్ చేసిన చైనా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ..




విద్యుత్ శ్రేణి వాహనాల వల్ల వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చార్జింగ్ సమయం. ఇదే చాలా మందిని వాటివైపు చూడకుండా చేస్తోంది. సాధారణ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కార్లు ఎక్కడైనా నిమిషాల్లో రీఫ్యూలింగ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రం కొన్ని గంటల సమయం రీచార్జ్ కోసం తీసుకుంటాయి. దీనివల్ల వాటిని ఎక్కువ దూరాలకు వినియోగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపైనే ఫోకస్ పెట్టిన ప్రధాన ఎలక్ట్రిక్ వాహన తయారీ దారులు పలు వినూత్న ఆవిష్కరణలను పరిచయం చేస్తున్నాయి. వీటిల్లో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాతో పాటు చైనాకు చెందిన బీవైడీ కూడా ఉన్నాయి. ఇప్పుడు ఈ రెండింటినీ కూడా తలదన్నే రీతిలో ఓ కొత్త బ్యాటరీని ఆవిష్కరించింది చైనాకు చెందిన జీక్ర్ సంస్థ. తాము తీసుకొచ్చిన ఈ బ్యాటరీలు 10శాతం నుంచి 80శాతం చార్జింగ్ కావడానికి కేవలం పదిన్నర నిమిషాలే తీసుకుంటుందని వెల్లడించింది. ఇదే సమయంలో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాకు చెందిన లేటెస్ట్ ఇన్వెన్షన్ మోడల్-3లో వినియోగంచే బ్యాటరీ ఇదే చార్జింగ్ చేయడానికి 15 నిమిషాలు పడుతుందని వివరించింది. ఈ బ్యాటరీ రేంజ్ 282 కిలోమీటర్లు ఉంటుందని పేర్కొంది. మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ ఈ బ్యాటరీలు మంచి పనితీరును అందిస్తాయని వివరించింది. దీనిని బట్టి తమ బ్యాటరీని ఎలాన్ మస్క్ టెస్లా కన్నా మెరుగైనదిగా కంపెనీ క్లయిమ్ చేసుకుందది. వచ్చే వారం కొత్త కారు.. చైనాకు చెందిన జీక్ర్ నుంచి కొత్త సెడాన్ వచ్చే వారం లాంచ్ కానుంది. 2025 జీక్ర్ 007 పేరుతో అందుబాటులోకి రానుంది. ఈ సెడాన్ లోనే జీక్ర్ రూపొందించిన అడ్వాన్స్ డ్ బ్యాటరీని అమర్చినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సినో ఆటో ఇన్ సైట్స్ డైరెక్టర్ టూ లీ మాట్లాడుతూ విద్యుత్ శ్రేణి వాహనాల మార్కెట్లో ఇక టెస్లా చార్జింగ్ టెక్నాలజీ బీట్ చేస్తూ కొత్త సాంకేతికతను జీక్ర్ రూపొందించిందన్నారు. జీక్ర్ క్లయిమ్ చేస్తున్న విషయాలు అద్భుతమనే చెప్పాలి. ఇది తప్పనిసరిగా ప్రపంచంలోనే వేగవంతమైన చార్జింగ్ టెక్నాలజీల్లో ఒకటిగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. జీక్ర్ సంస్థ ప్రస్థానం.. చైనా కార్ల తయారీలో దిగ్గజంగా పేరున్న గీలీకి చెందిన సంస్థే ఈ జీక్ర్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ హెూల్డింగ్ లిమిటెడ్, యూకేకు చెందిన లోటస్, స్వీడన్ కుచెందిన వోల్వో కూడా ఈ గ్రూపులోని సంస్థలే. దీనిని బట్టి జీక్ర్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ జీక్ర్ సంస్థకు చైనాలోనే 500 అల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ సంఖ్యను ఏడాది చివరి నాటికి రెట్టింపు చేసే లక్ష్యంతో జీక్ర్ పనిచేస్తోంది. 2026 నాటికి చైనా మొత్తంలో 10,000 చార్జింగ్ స్టేషన్లు అందుబబాటులో ఉంచుకునేలా కార్యాచరణను రూపొందించింది.

# వ్యాపారం



## ఒక్క రూపాయి కట్టకుండానే రూ.7 లక్షల వరకు ఇన్సూరెన్స్ ..



భారతదేశంలోని ప్రతి ఉద్యోగికి ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నెలవారీ జీతం నుండి కొంత మొత్తం తీసివేయబడుతుంది. నెలవారీ తగ్గింపులు ఉద్యోగి పీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఈ డబ్బును ఉద్యోగులు తమ అవసరాలకు వినియోగించుకోవచ్చు. బహుశా ఉద్యోగి తన పని జీవితమంతా పీఎఫ్ ఖాతా నుండి డబ్బు తీసుకోకపోతే అతను పదవీ విరమణ తర్వాత కూడా పెన్షన్ పొందవచ్చు. ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో అత్యంత ముఖ్యమైన పథకం ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్. ఎంత బీమా కవరేజీ అందించబడింది. ఈ ప్లాన్ ప్రత్యేకతలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఈపీఎఫ్‌వో ఈడీఎల్ఐ బీమా పథకం ప్రత్యేకతలు: ఉద్యోగుల భవిష్య నిధి పథకంలో సభ్యులకు రూ.7 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. దీని ప్రకారం, ఈ పథకం కింద సభ్యులు బీమాను పొందేందుకు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రాథమిక వేతనం రూ.15,000 కంటే ఎక్కువ ఉన్న వారికి గరిష్టంగా రూ.6 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గత 12 నెలల ఈపీఎఫ్ సభ్యుల సగటు నెలసరి జీతం కంటే బీమా మొత్తం 35 రెట్లు ఎక్కువ. అంటే గరిష్టంగా రూ.7 లక్షల వరకు బీమా అందుతుంది. ఈ పథకంలో రూ.1,15,000గా ఉన్న బోనస్ మొత్తాన్ని గత ఏప్రిల్ నుంచి రూ.1,75,000కు పెంచడం గమనార్హం. బీమాను ఎలా క్లెయిమ్ చేయాలి? సభ్యుడు అకాల మరణం సంభవించినట్లయితే, అతని నామినీ లేదా చట్టపరమైన వారసుడు బీమా మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దీని ప్రకారం, సభ్యుని నామినీ వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాలు. బహుశా నామినీ వయస్సు 18 కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు డబ్బును క్లెయిమ్ చేయవచ్చు. ఈ మొత్తాన్ని పొందడానికి డెత్ సర్టిఫికేట్, వారసత్వ ధృవీకరణ పత్రం వంటి పత్రాలు తప్పనిసరి.

## విజయ్ సేల్స్ ఫ్రీడమ్ సేల్‌లో కళ్లుచెదిరే ఆఫర్లు.. ఆ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాలా కంపెనీలు ఫ్రీడమ్ సేల్స్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నాయి. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ సైట్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ముగియగా ప్రస్తుతం ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ఊపందుకున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ విజయ్ సేల్స్ తన మెగా ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించింది, ఆడియో పెరిఫెరల్స్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది. విజయ్ సేల్స్‌లో ఉన్న ప్రతి ఉత్పత్తిపై ప్రత్యేక తగ్గింపు అందిస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ ప్రత్యేక ఆఫర్లను విజయ్ సేల్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో విజయ్ సేల్స్ ఫీడమ్ సేల్ గురించి వివరాలను తెలుసుకుందాం. సీఎంఎఫ్ ఫోన్ 1 లండన్ ఆధారిత ఫోన్ తయారీ సంస్థ నథింగ్ ఇటీవల సీఎంఎఫ్ ఫోన్ 1 పేరుతో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మీడియా టెఖ్ డైమెన్సిటీ 2500 చిప్‌సెట్ ద్వారా పని చేసే ఈ ఫోన్‌పై ఫ్రీడమ్ సేల్ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. సీఎంఎఫ్ ఫోన్ 1 6.7-అంగుళాల 120 హెచ్‌జెడ్ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేసే ఈ ఫోన్ ప్రస్తుతం విజయ్ సేల్స్‌లో రూ. 15,999కి అందుబాటులో ఉంది. అయితే మీరు వన్ కార్డు ఈఎంఐ ద్వారా కొనుగోలు చేస్తే రూ. 1,000 తగ్గింపును పొందవచ్చు. అలాగే యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హెూల్డర్‌లు 5 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఆర్‌బీ కార్డ్ హెూల్డర్‌లకు 7.5 శాతం తగ్గింపును కూడా అందిస్తుంది. వన్ ప్లస్ 12 ఆర్ ఈ ఫోన్‌ను 2024 జనవరిలో వన్ ప్లస్ ప్రారంభించింది. స్నాప్ డ్రాగ్ జెన్ 2 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ 6.78-అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ 8 జీబీ ం 256 జీబీ వేరియంట్‌ను రూ. 41,999కి కొనుగోలు చేయవచ్చు. అయితే ఐసీఐసీ కార్డ్ హెూల్డర్లు ఈఎంఐ లావాదేవీలపై రూ. 2,000 తగ్గింపును పొందవచ్చు. విజయ్ సేల్స్ కూడా వన్ ప్లస్ ఈఎంఐ, హెచ్‌ఎస్‌బీసీ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలపై 5 శాతం మరియు 7.5 శాతం తగ్గింపును అందిస్తోంది. ఐఫోన్15 ఫ్లిప్ కార్ట్ మాదిరిగానే విజయ్ సేల్స్ కూడా ఐఫోన్ 15ని తగ్గింపు ధరకు అందిస్తోంది. ఐఫోన్ 15 బేస్ వేరియంట్ 128 జీబీ ర్యామ్‌తో వచ్చే 6.1-అంగుళాల ఓఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. 48 ఎంపీ ప్రైమరీ కెమెరాతో వచ్చే ఈ ఫోన్‌ను ఐసీఐసీఐ బ్యాంక్, క్రెడిట్ కార్డ్‌తో కొనుగోలు చేస్తే రూ. 4,000 తగ్గింపు పొందవచ్చు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌ఎస్‌బీసీ బ్యాంక్, ఆర్‌బీఎల్ కార్డ్ వినియోగదారులు ఈఎంఐ లావాదేవీలపై 7.5 శాతం తగ్గింపును పొందవచ్చు. అలాగే వన్ కార్డు, యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హెూల్డర్‌లు 5 శాతం తగ్గింపును పొందవచ్చు.

# చందన

# బాధ్యతను సవాల్‌గా తీసుకుంది



మహిళలు ఇంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరు. అంతకన్నా సమర్థతంగా తమ సత్తా ఏంటో నిరూపించగలరు. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ తండ్రి అమ్మాలనుకున్న కంపెనీ బాధ్యతలను చేపట్టి కార్పొరేట్ దిగ్గజాలకు దీటుగా ఏడు వేల కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని నిలబెట్టిన మహిళ జయంతి చౌహాన్. ఎవరీమే..? అనేవారికి ఆమె ప్రతిభే ఆమెను పరిచయం చేస్తుంది. రెండేళ్ల క్రితం వరకు జయంతి చౌహాన్ తనకు నచ్చిన రంగమైన ఆర్కిటెక్చర్‌కు సంబంధించిన ఓ అంతర్జాతీయ కంపెనీని విజయవంతంగా నడిపిస్తూ ఉండేది. ఆమె తండ్రి భారతీయ బహుళజాతి కంపెనీ అయిన బిస్లరీకి రమేష్ చౌహాన్ చైర్మన్. కూతురిని మొదట ఈ వ్యాపార రంగంలోకి రమ్మని అడిగాడు. కానీ, వ్యాపార రంగంలో ఆసక్తి లేక ఆమె నిరాకరించింది. రమేష్ చౌహాన్ వయసు పై బడుతుండటం, ఎవరి మద్దతూ లేక?ోవడంతో కంపెనీని అమ్మాలని పెద్ద పెద్ద కార్పోరేట్ కంపెనీల యజమానులతో చర్చలు జరిపారు. 2022లో చేసిన చర్చలు సఫలం అయ్యాయి. కానీ, డీల్ అమలు కాలేదు. ఆ సమయంలో జయంతి చౌహాన్ తన తండ్రి కంపెనీకి నాయకత్వం వహించడానికి ముందుకు వచ్చింది. బిస్లరీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీలో పెద్ద మార్పు కనిపించింది. ఫ్యాషన్ ఐకాన్.. ఢిల్లీ, ముంబయ్ నగరాలలో జయంతి బాల్యం గడిచింది. ఆ తర్వాత ఫ్యాషన్ రంగం అంటే ఉన్న ఇష్టంతో ఆమె అమెరికాలోని లాస్ ఏంజిల్స్ ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్ నుంచి స్టైలింగ్‌లో పట్టా ?ందింది. లండన్ కాలేజ్ ఆఫ్ ఫ్యాషన్‌లో ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ స్టైలింగ్‌లో తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంది. తనదైన స్టైల్ మార్క్‌తో ఫ్యాషన్ ఐకాన్‌గా గుర్తింపు ?ందింది. స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ లండన్ నుంచి అరబిక్‌లో బిఏ కూడా చేసింది. కొత్త పానీయాల పరిచయం.. బిస్లరీ కంపెనీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తనదైన మార్క్‌ను చూపింది. వాటర్ కంపెనీ నుంచి కార్బొనేటెడ్ డ్రింక్స్‌ను పరిచయం చేసింది. ఈ కొత్త ఉత్పత్తులు సంస్థకు మరింత లాభదాయకంగా మారాయి. డిజిటల్, సోషల్ మీడియా ?ిట్‌ఫారమ్‌ల ద్వారా ప్రచారం కూడా ఉత్పత్తి వృద్ధిని పెంచింది. శీతల పానీయాల పరిశ్రమలోని దిగ్గజ కంపెనీలకు బిస్లరీ ప్రవేశం ఓ సవాల్‌గా మారుతుందని మార్కెట్ నిపుణులు భావించేంతగా కృషి జరిగింది. దీంతో టాటా గ్రూప్‌తో డీల్ కుదిరి, మినరల్ వాటర్ బ్రాండ్‌లలో పెట్టుబడులు పెట్టింది. ఇతర కార్పొరేట్ కంపెనీలతో జయంతి చౌహాన్‌కు చెందిన బిస్లరీ ఇంటర్నేషనల్ ?ోటీపడుతోంది. జయంతి తన 42 ఏళ్ల వయసులో వైస్ చైర్‌పర్సన్ హెూదాతో కంపెనీని దిగ్విజయంగా నడిపిస్తోంది. సేల్స్, మార్కెటింగ్ బృందానికి కూడా నాయకత్వం వహిస్తోంది. వ్యాపార రంగంలో తన నైపుణ్యాలను చూపలేనేమో అని సందేహించి తొలుత వెనకడుగు వేసినా, తండ్రి మీద ప్రేమతో తీసుకున్న బాధ్యతను మరింత దిగ్విజయంగా నడిపిస్తూ కార్పోరేట్ దిగ్గజాలకే ఔరా అనిపిస్తోంది. 'సమస్య మనదే, సవాల్ కూడా మనదే' అని నవ్వుతూ సమాధానమిచ్చే జయంతి లాంటి వ్యక్తులు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తారు.



# రోబోటిక్స్ విజేత

"రోబోటిక్స్ రంగంలో బాలురు మాత్రమే రాణిస్తారని ఒకప్పుడు అనుకున్నాను. అది కేవలం అపోహ మాత్రమే. బాలికలు కూడా రాణించగలుగుతారని, బాలురకంటే మెరుగైన ఫలితాలను సాధించగలరని నిరూపించాను" అన్నది ఉషా కుమావత్. పదిహేనేళ్ల ఉషా కుమావత్.గోవా, పంజిమ్ పట్టణంలో పదవ తరగతి చదువుతున్న ఉష గత మార్చి నెలలో దుబాయ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కోవెడర్ 5.0 ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ రోబో సిటీ చాలెంజ్‌లో విజేతగా నిలిచింది. యునైటెడ్ నేషన్స్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ కాన్సెప్ట్‌లో భాగంగా నిర్వహించిన పోటీల్లో అరవై దేశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో స్టెల్లార్ కంట్రోల్ స్కిల్స్‌లో ఉష ప్రతిభ కనబరిచింది. తన విజయాన్ని తన టీచర్ మాయా కామత్‌కి అంకితమిచ్చింది ఉషా కుమావత్. డియోగేమ్ కూడా తెలియదు.. "మా సొంతూరు రాజస్థాన్‌లోని గుహాలా గ్రామం. నేను పుట్టింది పెరిగింది గోవాలోనే. నాన్న భవన నిర్మాణరంగంలో టైల్స్ అమర్చే పని చేస్తాడు. అమ్మ గృహిణి. కంప్యూటర్‌ను దూరం నుంచి చూడడమే కానీ కనీసం తాకిన సందర్భం కూడా లేదు. అలాంటి నన్ను మా టీచర్ మాయా కామత్ ఒక రోబోటిక్స్ వర్క్ షాప్‌కి తీసుకెళ్లారు. నాకు చాలా ఆసక్తి కలిగింది. ఎన్నో సందేహాలు కలిగాయి. అవన్నీ టీచర్‌ని అడుగుతూ ఉంటే ఆమె కూడా చాలా ఇష్టంగా వివరించేవారు.కోడింగ్ కూడా నేర్పించారు. నాకు వీడియో గేమ్ ఆడిన అనుభవం కూడా లేదు. అలాంటిది రోబోటిక్స్‌లో నైపుణ్యం సాధించగలిగానంటే అంతా మా టీచర్‌ప్రోత్సాహమే. దుబాయ్‌లో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి ముందు గురుగ్రామ్‌లో జాతీయస్థాయి పోటీలకు తీసుకెళ్లారు. పోటీల వేదిక మీద రోబోను ఆపరేట్ చేయడం కొంత బెరుగ్గా అనిపించినప్పటికీ నా ప్రతిభను ప్రదర్శించగలిగాను. ఆ పోటీల్లోనే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాను. ఆ పోటీల్లో రాణించాలంటే ఇంకా చాలా బాగా సాధన చేయాలని నాకే అర్థమైంది. ఎక్కువ రోజుల్లేవు. నా రోబో పేరు క్వార్కీ. దాంతో ఐదు నిమిషాల సమయంలో మ్యాచింగ్ కలర్స్, జడ్జింగ్ డైరెక్షన్స్, నావిగేటింగ్, సెగ్రిగేటింగ్ వంటి పదకొండు పనులు చేయించి నిరూపించాలి నేను. రోజూ టైమ్ పెట్టుకుని సాధన చేస్తూ ఒక రోజుకంటే మరో రోజు ఇంకా తక్కువ సమయంలో పూర్తి చేస్తూ మొత్తానికి లక్ష్యాన్ని సాధించగలిగాను" అని వివరించింది ఉషా కుమావత్. పేరు మారింది. ఇదిలా ఉండగా... ఉషకు రోబోటిక్స్‌లో శిక్షణ ఇవ్వడం కంటే దుబాయ్ వెళ్లడానికి పాస్‌పోర్టు కోసం పడిన కష్టాలే పెద్దవన్నారు ఉష టీచర్ మాయా కామత్. "పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేయడానికి అవసరమైన పత్రాలను చూస్తే ఒకదానితో మరొకటి సరిపోలడం లేదు. స్కూల్ రికార్డ్సులో ఉషా కుమావత్ అని ఉంది, బర్త్ సర్టిఫికేట్‌లో ఉషా కుమారి అని ఉంది. బర్త్ సర్టిఫికేట్‌ను సరిచేయమని కోరుతూ ప్రభుత్వానికి దరఖాస్తు చేయాల్సి వచ్చింది. ఉష తల్లిదండ్రుల మ్యారేజ్ సర్టిఫికేట్ లేదు. వారి పెళ్లి రాజస్థాన్‌లోని వాళ్ల సొంతూరులో జరిగింది. ఆ సర్టిఫికేట్ కుదరదని పాన్ కార్డు కోసం అప్లయ్ చేశాం. పాన్ కార్డు రావాలంటే ముందు ఆధార్ కార్డులో పేరు సరి చేసుకోవాల్సి వచ్చింది. ఇన్ని ప్రయాసల తర్వాత పాస్‌పోర్టు జారీ అయింది. కానీ ప్రయాణఖర్చులు ప్రశ్నార్థకమయ్యాయి. గోవాలోని పెద్ద వ్యాపార కంపెనీలను అభ్యర్థించి మొత్తానికి అవసరానికి తగిన డబ్బు సమకూర్చగలిగాను. దుబాయ్ వరకు తీసుకెళ్లిన తర్వాత అక్కడ చక్కటి ప్రతిభ ప్రదర్శించి మనదేశానికి గౌరవం తెచ్చింది. ఉష లాగా నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఉంటే నేర్పించి వారిని విజేతలుగా తీర్చిదిద్దడానికి మాలాంటి టీచర్లు సిద్ధంగా ఉంటారు. మా విజయం మా విద్యార్థులే" అన్నారు మాయా కామత్.

## అందం ఆరోగ్యం కలగలిపిన సిరి : కలబంద

ప్రస్తుత కాలంలో కలబంద పేరువినని వారు లేరంటే అతిశయోక్తి కాదు. అలోయి జాతికి చెందిన ఇది ఉష్ణమండలంలో విస్తారంగా పెరుగుతుంది. అలోవెరా ఇతర ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయనేది కూడా చాలామందికి తెలుసు. అందంనుంచి ఆరోగ్యం దాకా కలబందతోలాభాల గురించి తెలుసుకుందాం. చర్మం, దంత, నోటి , జీర్ణ ఆరోగ్యానికి అలాగే బ్లడ్ షుగర్ లాంటి ఎన్నో సమస్యలకు చెక్ పెట్టడంలో సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.యాంటీఆక్సిడెంట్ లక్షణాలు సన్‌బర్న్ చికిత్సకు ఉపయోగడతాయి. చర్మం, జుట్టు అందాన్ని కాపాడుతుంది. అందుకే అనేక రకాల బ్యూటీ ప్రొడక్ట్సులో దీన్ని విరివిగా వాడతారు. దీంట్లో ఇంట్లోనే పెంచుకోవడం కూడా చాలా సులువు. కలబందలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. కలబందలో విటమిన్ ఏ, సీ, ఇ , బి-కాంప్లెక్స్, కాల్షియం, మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాలు వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఎంజైమ్‌లు, ఫైబర్‌లు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కాలిన గాయాలు , అటోపిక్ డెర్మటైటిస్ (1 ట్రస్టెడ్ సోర్స్, 2 ట్రస్టెడ్ సోర్స్) వంటి ఇతర చర్మ రుగ్మతలకు చికిత్సగా పని చేస్తుంది. కలబంద రసం ఆరోగ్య ప్రయోజనాలు.. ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. కొవ్వు నిల్వను నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. షుగర్ బోర్డర్‌లో ఉన్నవారు, ప్రీ డయాబెటిక్ రోగులకు కూడా ఈ కలబంద రసం బాగా పని చేస్తుంది. కలబంద పొట్టను శుభ్రపరుస్తుంది. జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. కలబంద రసం తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కలబంద రసాన్ని తరచుగా తీసుకోవడం వల్ల చర్మం గ్లో పెరుగుతుంది. జుట్టు రాలే సమస్య కూడా దూరమవుతుంది.

# ఇంజినీర్ టు క్రియేటివ్ డైరెక్టర్..



నేర్చుకోవాలనే తపన ఉంటే... అదే తపస్సు. ఆ తపస్సు ఫలితాలు ఊరకే పోవు. విజయాలకు బలాన్ని ఇస్తాయి. ఎలాంటి డిగ్రీలు, అనుభవం లేకుండానే ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది స్నేహిల్ దీక్షిత్ మెహ్రా. వేగంగా నేర్చుకోవాలనే తపన ఆమె బలం. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, రైటర్, కంటెంట్ క్రియేటర్, యాక్టర్, క్రియేటివ్ డైరెక్టర్‌గా బహుముఖ ప్రజ్ఞను సొంతం చేసుకుంది. జర్నలిస్ట్ కావాలనుకుంది స్నేహిల్. 'అదేం కుదరదు. ప్రొఫెషనల్ డిగ్రీ ఉండాల్సిందే' అన్నారు తల్లిదండ్రులు. దీంతో భో?ల్‌లో ఇంజినీరింగ్ చేసింది. చదువు పూర్తయిన తరువాత ముంబైలోని ఒక ఐటీ సంస్థలో పనిచేసింది. ఉద్యోగం చేస్తున్న మాటేగానీ తన మనసంతా టీవీ రంగంపైనే ఉండేది. ఒక ఫైన్ మార్నింగ్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఒక చానల్‌లో ట్రైనీగా చేరింది. తల్లిదండ్రులు ఆందోళన పడ్డారు.'జర్నలిజంలో ఎలాంటి డిగ్రీ లేకుండా నెగ్గుకు రావడం కష్టం' అన్నారు. ఆ తరువాత తల్లి మాత్రం 'ఫరవాలేదు' అన్నట్లుగా మాట్లాడింది. అండగా నిలబడింది. ముంబైలో ఉండే సోదరుడుప్రోత్సహించాడు. కొత్త ప్రయాణంలో స్నేహిల్‌కు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. 'ఓటమిని దరి చేరనివ్వవద్దు' అని బలంగా అనుకునే స్నేహిల్ ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తూ వెళ్లింది. సవాళ్లను అధిగమించే శక్తి తనకు త్వరగా నేర్చుకునే నైపుణ్యం నుంచి వచ్చింది. స్టోరీ టెల్లింగ్‌పై ఉన్న ?షన్‌తో టెలివిజన్ నుంచి ఓటీటీకి అక్కడి నుంచి సోషల్ మీడియాకు వచ్చిన స్నేహిల్ ప్రతిచోటా తనను తాను నిరూపించుకుంది. ఎన్నో షోలు చేసి రైటర్‌గా, క్రియేటివ్ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. 'అప్‌హరణ్' వెబ్ సిరీస్‌లో నటించడం ద్వారా నటిగా కూడా మంచి మార్కులు తెచ్చుకుంది. ఇదంతా ఒక్క ఎత్తయితే 'హీరామండీ' కోసం డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ టీమ్‌లో చేరడం మరో ఎత్తు. రైటింగ్ విభాగంలో పనిచేసిన స్నేహిల్‌కు సంజయ్ లీలా భన్సాలీ కొన్ని సీన్‌లను డైరెక్ట్ చేసే అవకాశం ఇచ్చాడు. ఆ సీన్‌లు బాగా చేయడంతో 'హీరామండీ' సిరీస్‌కు అడిషనల్ డైరెక్టర్‌గా ప్రమోట్ అయింది. 'ఇది పదిహేడు సంవత్సరాల కష్టఫలితం. భన్సాలీతో పని చేయడం వరంలాంటిది. ఫిల్మ్‌మేకర్,ప్రొడ్యూసర్‌గా ఆయనకు మూడు దశాబ్దాల అనుభవం ఉంది. ఆయన అనుభవాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఆయనతో పనిచేయడం అంటే ఫిల్మ్ స్కూల్‌లో చేరి ఎన్నో విషయాలు నేర్చుకోవడంలాంటిది' అంటుంది స్నేహిల్. ఇక ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తన అనుభవాన్ని గురించి చెబుతూ... 'కామెడీ అనేది రిస్క్. కొన్నిసార్లు ప్రేక్షకులకు ఏది నచ్చుతుందో, ఏది నచ్చదో ఊహించలేము. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా నా వీడియోల నుంచి ఇన్‌స్టంట్ ఫీడ్‌బ్యాక్ తెలుసుకునేదాన్ని. ఫలానా వీడియో అభ్యంతరకరంగా, నొప్పించేలా ఉంది అనే కామెంట్స్ కనిపిస్తే వెంటనే ఆ వీడియోను తొలిగించేదాన్ని. ఎవరినీ నొప్పించకుండా అందరూ హాయిగా నవ్వుకునేలా కంటెంట్‌ను రూ?ందించడం అనేది నిజంగా సవాలే' అంటుంది బహుముఖ ప్రజ్ఞాశాలి స్నేహిల్ దీక్షిత్ మెహ్రా. కలల దారిలో... కలలు కనడం అనేది నాకు చిన్నప్పటి నుంచే అలవాటు. కల కనడం గొప్ప ఉత్సాహాన్ని ఇస్తుంది. అయితే ఉత్సాహం దగ్గర మాత్రమే ఆగిపోకుండా నా కలను సాకారం చేసుకోవడానికి కష్టపడ్డాను. నేర్చుకోవాలనే ఉత్సాహం, నిరంతర కష్టం మనకు విజయాన్ని చేకూరుస్తాయి. %-% స్నేహిల్ దీక్షిత్ మెహ్రా

# అమ్మలకు కునుకు పాట్లు!



వేసవి సెలవులు అమ్మలకు కంటి మీద కునుకును దూరం చేస్తున్నాయి. పిల్లలు ఇంటిపట్టున ఉంటే తల్లులకు సంతోషమే! అయితే, మారిన కాలమాన పరిస్థితుల్లో చాలామంది మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ క్రమంలో పిల్లలు ఇంటిపట్టున ఉండటంతో వారి యోగక్షేమాల గురించి ఆలోచిస్తూ అమ్మలు కుంగిపోతున్నారట. ఉద్యోగాలు చేయని మహిళలు సైతం పనిభారంతో సతమతమవుతున్నారని ఓ అధ్యయనంలో తేలింది. పిల్లలు ఇంట్లోనే ఉండటం, పని పెరగడం ఈ కారణాలన్నీ అమ్మను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయట. ఫలితంగా వారు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవ్వడమే కాక, నిద్రలేమితో బాధపడుతున్నారని సర్వే సారాంశం. సెలవుల కారణంగా పిల్లల నిద్రవేళల్లో మార్పులు కూడా తల్లుల్లో నిద్రలేమికి కారణంగా విశ్లేషిస్తున్నారు. చిన్నారులు వేళ కాని వేళ పడుకోవడం, తక్కువ నిడివి నిద్ర కారణంగా వారి సంరక్షణ బాధ్యత పెరుగుతున్నదట. వారి ఆలనాపాలనా చూస్తూ అమ్మలు ప్రశాంత నిద్రకు దూరమవుతున్నారని స్టడీ చెబుతున్నది. మొత్తంగా ఉద్యోగాలు చేస్తున్న తల్లులకు, ఇంటిపట్టున ఉంటున్న అమ్మలకు వేసవి సెలవులు భారంగానే గడుస్తున్నాయి. అయితే, పిల్లలను వేసవి శిక్షణ తరగతులకు పంపితేనో, ఇతర వ్యాపకాల్లో బిజీగా ఉంచితేనో కొంతలో కొంతైనా సమయం చిక్కుతుందని సర్వేకారులు చెబుతున్నారు.

# చల్లని పానీయాలు!

వేసవి తుదకు వచ్చింది. అకాల వర్షాలు ఓ రెండు రోజులు వాతావరణాన్ని చల్లబరచినా.. మళ్లీ వేడి రాజుకుంటున్నది. రోళ్లు పగిలేంత కాకున్నా.. రోహిణి కార్తె కొద్దికొద్దిగా ముదురుతున్నది. ఈ ఉష్ణతాపానికి విరుగుడు పడకపోతే శరీరం డీహైడ్రేట్ అవుతుంది. ఇందుకోసం నీళ్లతోపాటు పండ్లరసాలు, కాయగూరల సలాడ్లు తీసుకోవడం తప్పనిసరి. భానుడి భగభగల నుంచి తప్పించుకోవడానికి ఈ పానీయాలు ప్రయత్నించండి. హెర్బల్ టీ వేసవి తాపాన్ని చాలావరకు తగ్గిస్తుంది. దీనిలో అనేక రకాల ఫ్లేవర్లు ఉంటాయి. హెర్బల్ టీలో కెఫీన్ ఉండదు. యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. ఇవి కిడ్నీ, లివర్ మీద ఒత్తిడి తగ్గించి అక్కడ పేరుకున్న టాక్సిన్స్‌ని బయటికి పంపేస్తాయి. గ్రీన్ టీ, హైబిస్కస్ టీ ఇందుకు బాగా పనిచేస్తాయి. ఒత్తిడిని తగ్గించి మనసుకు ప్రశాంతతను చేకూర్చుతాయి. సుఖంగా నిద్రపోవడానికి చామోమిల్ టీ, లావెండర్ టీ పుచ్చుకుంటే మంచిది.సబ్జా గింజలను రాత్రంతా నానబెట్టి నిమ్మరసంతో తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాలు అందుతాయి. ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఈ పానీయం శక్తి స్థాయులను పెంచుతుంది. జీర్ణక్రియకు సాయపడుతుంది. శరీరంలో నీటి నిల్వలను స్థిరంగా ఉంచుతుంది.పచ్చిమామిడితో తయారుచేసే ఆమ్ పన్నా షర్బత్ శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది. తీపి, పులుపు కలగలసిన రుచితో ఉండే దీనిలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డీ హైడ్రేట్ బారిన పడకుండా కాపాడుతాయి.మజ్జిగ చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. పొట్ట ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. వేడిని నియంత్రిస్తుంది.

# దగ్గడంతో తొడ ఎముక విరిగిపోవడమా?..షాక్‌లో వైద్యులు!





కొంతమందికి పొడి దగ్గులా వచ్చి నాన్‌స్టాప్‌గా వస్తుంటుంది. దీంతో కొందరికి పక్కటెముకల్లో నొప్పి రావడం లేదా ఒక్కోసారి చిన్నగా విరగిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇవి కాస్త సున్నితమైన ఎముకలు కావడంతో చిన్న ప్రమాదానికి గురైన మొదటగా ఈ పక్కటెముకలకే చిన్నగా క్రాక్ రావడం లేదా విరగడం జరుగుతుంది. కానీ ఇక్కడొక వ్యక్తికి మాత్రం ఏకంగా దగ్గినందుకే శరీరంలో అత్యంత బలంగా ఉండే తొడ ఎముక విరిగిపోయింది. వైద్యులు సైతం ఈ కేసును చూసి షాక్‌కి గురయ్యారు. ఈ దిగ్భ్రాంతికర ఘటన ఎక్కడ చోటు చేసుకుందంటే..చైనాకి చెందిన 35 ఏళ్ల వ్యక్తి దగ్గుతో బాధపుడుతున్న సమయంలో తొడ ఎముక ఫ్రాక్చర్‌కు గురయ్యాడు. ఈ తొడ ఎముక అనేది మానవ శరీరంలో అత్యంత గట్టి ఎముక. అలాంటి జస్ట్ దగ్గడం వల్లే ఇరిగిపోడం ఏంటని వైద్యులు ఆశ్చర్యపోయారు. 35 ఏళ్ల వ్యక్తి దగ్గిన తర్వాత నుంచి తోడ భాగం ఒక విధమైన తిమ్మిరితో కూడిన నొప్పితో బాధపడుతూ ఆస్పత్రికి చేరినట్లు వైద్యులు తెలిపార. బాధితుడు తొలుత ఈ విషయం గురించి చెప్పినప్పుడూ షాక్‌కి గురయ్యాం. అని అన్నారు. వెంటనే ఆ రోగిని తాము ఆర్థోపెడిక్స్ విభాగానికి పంపించి చెకప్ చేయగా..అతడి తొడ ఎముక ఫ్యాక్చరయ్యిందని చెప్పారు. అయితే ఇది పడటం వల్లన, ప్రమాదం వల్ల జరిగిన గాయం కాదని కూడా తేల్చారు. దీంతో దీన్ని అత్యంత అరుదైన కేసుగా భావించి..అసలు ఇలా జరగడానికి గల కారణాలపై అధ్యయనం చేయడం ప్రారంభించామని వైద్యులు తెలిపారు. అయితే అతడి నొప్పి తీవ్రతరం కావడంతో ఎక్స్‌రే వంటి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. దీంతో అతని ఆరోగ్యపు అలవాట్లు గురించి కూడా ఆరా తీశారు వైద్యులు. ఎందుకంటే అతడు వయసు పరంగా చిన్న వ్యక్తి కానీ ఎక్స్‌రే తీసినప్పుడూ ఎముకలు ఏకంగా 80 ఏళ్ల వ్యక్తి మాదిరిగా ఎముకలు ఉండటంతో అతని జీవనశైలిపై దృష్టిసారించారు వైద్యులు. అదీగాక ఇంతవరకు ఎలాంటి ఎముకల వ్యాధులతో కూడా బాధపడని వైద్య చరిత్ర కూడా ఆ వ్యక్తికి లేదు. ఐతే అతని జీవనశైలి సంక్రమంగా లేదని వైద్యులు తేల్చి చెప్పారు. మంచినీళ్లు తాగే అలవాటు లేదని, ఎక్కువగా సోడాలు, డ్రింక్‌లతో లైఫ్‌స్టయిల్ ఉందని వైద్యులు చెప్పారు. కార్బోనేటెడ్ పానీయాలు ఎముకలను ప్రభావితం చేస్తాయా..? కార్బోనేటేడ్ పానీయాలు తాగడం వల్ల శరీరం కాల్షియంను గ్రహించకుండా చేస్తాయి. తద్వారా ఎముక సాంద్రతపై ఎఫెక్ట్ ఏర్పడతుంది. నిపుణులు అభిప్రాయం ప్రకారం..కార్బన్‌డయాక్సైడ్ వాయువుతో నింపిన డ్రింక్స్, సెల్ట్‌జర్‌వాటర్, ఫిజీ వాటర్‌ల వల్ల యాసిడ్‌కి గురువ్వుతాం. దీంతో పళ్లపై ఉండే ఎనామెల్ దెబ్బతినడం జరుగుతుంది. కోలా తాగేవారికి అయితే ఎముకలు దారుణంగా క్షీణతకు గురవ్వుతాయి. ఇది కాస్త బోలు ఎముకల వ్యాధికి దారితీస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. నేషనల్ బోలు ఎముకల వ్యాధి ఫౌండేషన్ ప్రకారం..సగం కంటే ఎక్కువ మంది అమెరికన్లు ముఖ్యంగా రుతుక్రమం ఆగిపోయిన స్త్రీలకి బోలు ఎముకల వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ. కోలా, పెప్సీల్లో ఉండే పాస్ఫోరిక్ యాసిడ్ కాల్షియాన్ని తటస్థం చేసేలా ప్రయత్నిస్తుంది. ఫలితంగా శరీరం ఆహరంలోని తగినంత కాల్షియం గ్రహించలేని స్థితికి చేరుకుని ఎముకలపై ప్రభావం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల చిన్న వయసులోనే ఎముకలు పట్టుతప్పడం లేదా ఎముకలకు సంబధించిన వ్యాధుల బారిన పడతారని చెబుతున్నారు.

# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్ఫరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.



# ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృధా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

# ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..! రోజూ తింటే రోగాలు మాయం.. మెరిసే, అందమైన చర్మం మీ సొంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

# మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

# కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

## ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

# ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



# పుష్-2 విడుదల తేదీ ప్రకటన

## డిసెంబర్ 5న విడుదల చేయాలని నిర్ణయం



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'పుష్ప ది రూల్'. 'పుష్ప ది రైజ్'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా విడుదల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ చిత్ర నిర్మాతలు, డిస్టిబ్యూటర్స్ గురువారం మీడియా ముందుకు వచ్చారు. సినిమా చిత్రీకరణకు సంబంధించిన విషయాలతోపాటు, రిలీజ్ డేట్ గురించి మాట్లాడారు. అభిమానుల కోరిక మేరకు అనుకున్న డేట్ డిసెంబర్ 6 కంటే ఒక రోజు ముందే డిసెంబర్ 5 దీనిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీనిపై బన్నీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుకుమార్ – అల్లు అర్జున్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో 'పుష్ప ది రైజ్' తెరకెక్కింది. రష్మిక కథానాయిక. ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మితమైంది. ఎన్నో అంచనాల మధ్య 2021లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును అందుకున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో 'పుష్ప' తీర్చిదిద్దారు. కూలీగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన పుష్పరాజ్.. ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి ఎలా వెళ్లాడనే ఆసక్తికర అంశాలతో 'పుష్ప ది రైజ్' చిత్రీకరించారు. ఆ తర్వాత అతడికి ఎదురైన ఇబ్బందులు ఏమిటి? వాటిని ఎలా ఎదుర్కొన్నాడు? అనే అంశాలతో 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. రిలీజ్ డేట్ ప్రకటించడంతో త్వరగా చిత్రనిర్మాణం పూర్తి చేసే పనిలో పడ్డారు.



## గంగమ్మ జాతర హైలెట్ అవుతుంది



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పుష్ప ది రూల్'. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. పుష్ప నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్ మాట్లాడుతూ.. సినిమాకు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నాడు. అల్లు అర్జున్ ఈ సినిమా కోసం గత 2 ఏండ్ల నుంచి పగలు రాత్రి అని తేడా లేకుండా ఎంతో కష్టపడి పని చేశాడు. అల్లు అర్జున్ కెరీర్‌లోనే ఇది బెస్ట్ మూవీ అవుతుంది. ఇది కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమాలో గంగమ్మ జాతర ఎపిసోడ్ దాదాపు 35 రోజుల పాటు జరిగింది. ఈ మూవీలోనే బెస్ట్ మాస్టర్ పీస్ ఎపిసోడ్ అవుతుంది. అలాగే పుష్ప 2 షూటింగ్ ఐటెం సాంగ్‌తో సహా నవంబర్ 5వ తారీఖుకి పూర్తవుతుంది. ఆ నమ్మకంతోనే మొదట ప్రకటించినదానికంటే ఒకరోజు ముందుగా డిసెంబర్ 5 రిలీజ్ అని ప్రకటించాం అంటూ నిర్మాత తెలిపాడు.

### వార్-2లో మరో స్టార్

## షారూఖ్ అంటూ.. వార్తలు

మంచి కథ అయితే చాలు ఏ భాష సినిమాపైనా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. దానికి తగట్టే హీరోలు కూడా కథలు, కాంబినేషన్‌లు ఎంపిక చేసుకుంటున్నారు. మల్టీస్టారర్‌కు కొత్త డెఫినేషన్ ఇస్తున్నారు. టాలీవుడ్ హీరో బాలీవుడ్ స్టార్‌తో కలిసి సినిమా చేయడం, దానికి పాన్ ఇండియా ఇమేజ్ రావడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. మల్టీస్టారర్స్‌లో కూడా కొన్ని కాంబోలు అబ్బా ఏం కాంబినేషన్‌రా అనిపిస్తాయి. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా అవుతుంటాయి. అలాంటి కలయికే ఎన్టీఆర్(జెబిస) – హృతిక్ రోషన్ ఊసతిబిరతీ ఖీనీబరజీని). వీరిద్దరూ కలిసి 'వార్ 2'లో కలిసి నటిస్తున్న సంగతి తెలిసిందే. 'దేవర' తరవాత ఈ సినిమా కోసం కాల్షీట్లు కేటాయించాడు తారక్. కొన్నాళ్ల క్రితం 'వార్–2'కి సంబంధించిన కొంత చిత్రీకరణ జరిగింది. ఇప్పుడు మరో షెడ్యూల్ మొదలైంది. ఎన్టీఆర్, హృతిక్ లపై యాక్షన్ దృశ్యాలతోపాటు ఓ పాటను తెరకెక్కించనున్నారని సమాచారం. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి మరో వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో షారుక్ ఖాన్ కూడా నటించబోతున్నాడని ముంబై మీడియా చెబుతున్నాయి. ఇందులో షారుఖ్ ఓ యాక్షన్ ఎపిసోడ్ లో కనిపిస్తారని, 'పఠాన్' సినిమాలో కనిపించిన లుక్‌లో ఉంటారని టాక్. అంతేకాదు.. ఎన్టీఆర్, హృతిక్, షారుఖ్ ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తారని తెలుస్తోంది. అదే నిజమైతే థియేటర్లో అభిమానులకు పూనకాలే. షారుక్‌కు గెస్ట్ రోల్ లో ఎంట్రీ ఇవ్వడం, తన అభిమానుల్ని అలరించడం బాగా సరదా. అందులో భాగంగానే ఈ గెస్ట్ రోల్ కు 'ఓకే' చేశాడని తెలుస్తోంది. ఆయన ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే యేడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




## ఓ సందేశం ఇవ్వాలన్నదే మా తపన

### అందుకే మా చిత్రానికి టాక్సిస్ అని పెట్టాం: యశ్



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది దీని ట్యాగ్ లైన్. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో యశ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు 'టాక్సిక్' అనే టైటిల్‌ను తనే సూచించినట్లు చెప్పారు. ఆ టైటిల్ పెట్టడానికి గల కారణాన్ని వివరించారు. పరిశ్రమలో ఇప్పటివరకు పిల్లల కోసం చాలా కథలు తెరకెక్కాయి. కానీ మేము ఈ సినిమాతో పెద్దలకు సందేశం ఇవ్వాలని నిర్ణయించు కున్నాం. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్‌లైన్ పెట్టాం. ప్రస్తుతం మనలో చాలామంది గందరగోళ పరిస్థితుల్లో ఉన్నాం. 'టాక్సిక్' అనే పదాన్ని ఎన్నో సందర్భాల్లో ఉపయోగిస్తాం. మనమందరం కూడా విషపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నాం అందుకే ఈ టైటిల్, ట్యాగ్‌లైన్ చాలా సందర్భోచితంగా అనిపించాయి. కథ వినగానే టైటిల్ సూచించా అని యశ్ చెప్పారు. దర్శకురాలు గీతూమోహన్ దాస్ గురించి యశ్ మాట్లాడుతూ.. ఆమెకు మాస్ పల్స్ తెలుసన్నారు. గతంలో ఆమె ఎలాంటి సినిమాలు చేశారు.. వాటి ఫలితమేంటి? అన్నది కాకుండా ప్రస్తుతం ఏం కథ చెప్పాలనుకుంటున్నారనేది మాత్రమే చూసినట్లు చెప్పారు. ఆమెకు సినిమా అంటే ప్యాషనని.. ఈ చిత్రంలో మహిళా పాత్రలు చాలా ఉన్నాయని వెల్లడించారు. ఆ హీరోయిన్ల వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. యశ్ 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ నటి తారా సుతారియా ఇందులో భాగమయ్యారంటూ జరిగిన ప్రచారాన్ని తాజాగా ఆమె ఖండించారు. కథానాయికలుగా నలుగురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. మొదట సాయిపల్లవి పేరు బయటకురాగా.. ఆ తర్వాత కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీల పేర్లు వైరలయ్యాయి. ఈవిషయంలో అధికారిక ప్రకటన కోసం అందరూ ఎదురుచూస్తున్నారు.

### అనుకోకుండా వచ్చి...

## అగ్ర నటుడిని అయ్యా

### చిత్ర పరిశ్రమకు ఎంట్రీపై సూర్య వెల్లడి



భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు హీరో సూర్య. ఆయన సినిమా వస్తుందంటే కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ సందడి నెలకొంటుంది. ఈ స్టార్ హీరో చిత్ర పరిశ్రమ ఎంట్రీకి సంబంధించి గల కారణాన్ని వివరించారు. తన తల్లి తీసుకున్న బ్యాంక్‌లోన్ తీర్చాలని పరిశ్రమకు వచ్చినట్లు వెల్లడించారు. చదువు అయిపోగానే ఓ గార్మెంట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మొదట 15 రోజులకు రూ.750 ఇచ్చారు. మూడు సంవత్సరాల తర్వాత నెలకు రూ.8000 చేశారు. ఏదో ఒకరోజు సొంతంగా కంపెనీ పెట్టాలని అనుకున్నాను. ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఆ సమయంలో మా నాన్నకు తెలియకుండా అమ్మ బ్యాంక్‌లో రూ.25వేలు లోన్ తీసుకున్నట్లు నాతో చెప్పింది. ఆలోన్ తీర్చడం కోసమే మణిరత్నం సినిమాలో అవకాశం రాగానే అంగీకరించా. నేను చిత్రపరిశ్రమలోకి రావాలని, నటుడిగా ఎదగాలని కలలో కూడా అనుకోలేదు. మా అమ్మకు రూ.25వేలు ఇచ్చేసి.. 'మీ లోన్ అయిపోయింది. ఇక బాధపడొద్దు' అని చెప్పేద్దామనుకున్నా.. దాని కోసం నా కెరీర్ ప్రారంభించా.. ఇప్పుడు సూర్యగా ఇంతమంది అభిమానులను సొంతం చేసుకున్నా అని సూర్య చెప్పారు. 1997లో విడుదలైన ఓ నెర్రుక్కు నెర్ అనే తమిళ సినిమా ద్వారా సూర్య ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. వసంత్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను మణిరత్నం నిర్మించారు. ఇందులో విజయ్ హీరోగా నటించగా సూర్య కీలకపాత్రలో కనిపించారు. ఈ చిత్రం తర్వాత సూర్య వరుస అవకాశాలు అందుకొని స్టార్‌గా ఎదిగారు. ప్రస్తుతం సూర్య నటించిన 'కంగువా' విడుదలకు సిద్ధంగా ఉంది. శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ చిత్రం గురించి సూర్య మాట్లాడుతూ.. 'కంగువా' స్క్రిప్టును డైరెక్టర్ శివ చెప్పినప్పుడే నేను కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టబోతున్నా అని అనిపించింది. లార్జర్ దేన్ లైఫ్ 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి 2898 ఏడీ'లాంటి సినిమాలు ఇప్పటికే చూశాం. ఆ విషయంలో కోలీవుడ్‌లో 'కంగువా'తో మేం తొలి అడుగేశాం అనుకుంటున్నా. తమిళ్‌లో ఇప్పటివరకూ ఇలాంటి సినిమా రాలేదు' అని తెలిపారు.

Printed, Published & Owned by **B. Srinivas**, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289, Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S ) Editor: B.Shyamala, **RNI NO. APTEL/2006/18964,** cell : 9100411396, mail: thecrimenews123@gmail.com